నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 12 | సంచిక : 257 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 6 శుక్రవారం,డిసెంబర్,2024 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## ఈవీఎం గోడౌన్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి




రంగారెడ్డి జిల్లా/నగరనిజం: రంగారెడ్డి జిల్లాలోని రాజేంద‌ర్‌నగర్ ఈవీఎం గోడౌన్స్‌ను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్‌త్రైమాసిక తనిఖీ నిర్వహించారు. భద్రపరిచిన బ్యాలెట్ యూనిట్ లు, ఎన్నికలసామాగ్రిని గదులను కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భాంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ఓటింగ్ యంత్రాల వివరాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలనిసూచించారు. ఈ సందర్బంగా జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్‌గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం భద్రపరిచినగోడౌన్ ను వారి సమాక్షంలో సీల్ వేయించడం జరిగినది.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తహశీల్దార్, వేర్ హౌస్ఇంచార్జీ బొమ్మ రాములు, రాజవర్ధన్ రెడ్డి ఎలక్షన్ సుపరిటెండెంట్, కె. రఘుటెక్నికల్ మానేజర్ రంగారెడ్డి, సంబంధిత అధికారులు, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, సిపి ఐ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మరికల్ ఎస్సై రాములకు ఘన సన్మానం




నారాయణపేట,డిసెంబర్ 5,( నగర నిజం ):నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎం రాములకు గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాలువాలు కులములతో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మరికల్ మండల నాయకులు మరికల్ పట్టణ మత్స్య కార్మిక సంఘం ఉపాధ్యక్షులు జంగిడి శ్రీనివాసులు, మండల నాయకులు రామకృష్ణారెడ్డి, చెన్నయ్య, కురువ గోవర్ధన్, బొల్ల రాజు, వి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మోమిన్ పెట్ ప్రాంత అభివృద్ధికి కృషి

**33/కెవి విద్యుత్ ఉపకేంద్ర ట్రాన్స్ ఫార్మర్ ప్రారంభం**
**64 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ**
**మంత్రి సహాయ నిధి కింద వినియోగదారులకు 10 లక్షల చెక్కుల అందజేత**
**సభాపతి చేతుల మీదుగా అంగన్వాడి పిల్లలకు దుస్తుల పంపిణీ**
**పల్లె దావకాన భవనాన్ని ప్రారంభించిన సభాపతి**
**అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ అందిస్తాం**
**తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**




వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 5 నగర నిజం : వికారాబాద్ జిల్లా మోమిన్ పెట్ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.గురువారం మోమిన్ పేట మండలంలో వివిధ అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాల్లో సభాపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్కతల ప్రాంతంలో 52 లక్షల వ్యయంతో నిర్మించిన 33/కెవి విద్యుత్తు ఉపకేంద్రం , అదనపు పవర్ ట్రాన్స్ ఫార్మర్ ను సభాపతి ప్రారంభించారు. మోమినిపేట్ రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 64 మంది లబ్ధిదారులకు 66 లక్షల 73 వేల రూపాయల చెక్కులను అదేవిధంగా 25 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 10 లక్షల 73 వేల చెక్కులను ఆయన అందజేశారు. అదేవిధంగా చంద్రాయన్ పల్లి అంగన్వాడి, పూర్వ ప్రాథమిక పాఠశాల పిల్లలకు సభాపతి చేతుల మీదుగా ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. మొరంగపల్లిలో 15వ ఆర్థిక సంఘం, డిఎంఎఫ్టి లు సంయుక్తంగా 25 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర ( పల్లే దవాఖాన ) భవనాన్ని సభాపతి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆర్థిక పరిస్థితిని అధిగమిస్తూనే ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చడం జరుగుతుందన్నారు. 266 కోట్ల నిధులతో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, పంట పొలాలకు వెళ్లే రోడ్ల నిర్మాణాలు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు. కల్కోడ ప్రాంతంలో పరిశ్రమల స్థాపనకు ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. పరిశ్రమలు ఏర్పాటుతో ప్రాంత అభివృద్ధితోపాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం గృహ ఆవాసాలకు అందించే సోలార్ ప్రాజెక్టుకు మోమిన్ పేటను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలలో భాగంగా చిన్న సన్న కారు రైతులను ఆదుకునేందుకు అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీని వర్తింప చేస్తామని అదేవిధంగా రెండు విడతల రైతు భరోసా పై డిసెంబర్ 9న రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం జరుగుతుందని, ప్రతి ఇంటికి ప్రభుత్వం ప్రకటించిన మహాలక్ష్మి పథకం కింద మహిళలకు 2500 రూపాయలను చెల్లించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పిఎసిఎస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఇ లీలావతి, ఆర్ అండ్ బి ఇఇ శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మి సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.


## కాంగ్రెస్ ప్రజాపాలన విజయోత్సవాల సంబరాలు

**ముఖ్యఅతిథిగా హాజరైన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కోలన్ హనుమంత్ రెడ్డి.**



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 5, (నగర నిజం): చింతల్ డివిజన్ పరిధి వివేకానంద నగర్. రంగనగర్ లో నిర్వహించిన కాంగ్రెస్ ప్రజాపాలన విజయోత్సవాల సంబరాలు భాగంగా ముఖ్య అతిథిగా జెండా పండుగలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడచిన సంవత్సర కాలంలో సీఎం రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారెంటీ లలోని రైతు భరోసా మహిళా ఉచిత బస్సు గృహ జ్యోతి వంటివి ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న కాలంలో మహాలక్ష్మి వంటి మిగతా గ్యారంటీలను కూడా అమలు చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో.మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి . చింతల్ డివిజన్ అధ్యక్షులు పండరి. సీనియర్ నాయకులు.. జేమ్స్. బాల్ రెడ్డి , గుజ్జులశ్రీనివాస్ రెడ్డి , శ్రీనాథ్ ,మధు, ప్రేమ్, నాగరాజు. పృధ్వి, కమల, లక్ష్మి,నాగమణి,లలిత,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ





జవహర్ నగర్ నగర నిజంన్యూస్ డిసెంబర్ 5 జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మల్కారం లో పి.వి.ఎం బ్రదర్స్ రమేష్ , జగన్నాథ్ , శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శబరిమల మాజీ మేల్ శాంతి బ్రహ్మశ్రీ శంకరన్ నంబ్రుద్ది చేతుల మీదుగా మహా గణపతి హెూమం అయ్యప్ప పడిపూజ నిర్వహించారు భజన ప్రశాంత్ గురు స్వామి బృందం చేపట్టారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామిని మనసారా స్మరించి అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగిందిఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మలిపెద్ది సుధీర్ రెడ్డి జవహర్ నగర్ డిప్యూటీ మేయర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ ప్రజాపాలన సంబరాల వేడుకలు

**కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కోలన్ హనుమంత్ రెడ్డి.**



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 5, ( నగర నిజం): తెలంగాణ కాంగ్రెస్ ప్రజాపాలన సంబరాలలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ లో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం. మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గార్ల చిత్రపటానికి పాలాభిషేకం చేసి, పరిశుద్ధ కార్మికులకు శాల్వాతో సత్కరించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం రంగ నగర్ లో.ఐ ఎన్ టి యు సి నాయకులు నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో జెండా ఆవిష్కరించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి.ఈ కార్యక్రమంలో. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, డివిజన్ అధ్యక్షులు పండరి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జేమ్స్, గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి, బాల్ రెడ్డి, మధు , ప్రేమ్ , నాగరాజు. తదితరులు పాల్గొన్నారు.

## గున్ముకుల గ్రామానికి విద్యుత్ స్తంభాలు,మెటీరియల్ మంజూరు చేయాలి



నారాయణపేట,డిసెంబర్ 5,( నగర నిజం ):నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని గురుముఖుల గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ కడప రాయుడు దేవాలయానికి విద్యుత్ స్తంభాలు మెటీరియల్ను పేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పరిణికా రెడ్డి ద్వారా మంజూరు చేయాలని గున్ముకుల గ్రామస్తులు మాధవ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ ఇట్టి విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కావాలి నరహరి, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సేవలాల్ సమితి క్రీడోత్సవాలను ప్రారంభం

**మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**



నారాయణపేట,డిసెంబర్ 5,( నగర నిజం ):నారాయణపేట జిల్లా కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి మిని స్టేడియంలో సేవాలల్ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ వేడుకలను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, నారాయణపేట ఏఎంసీ ఛైర్మన్ రాంపురం శివారెడ్డి పూజ కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న బంజార సోదరులు భారీ ఎత్తులో క్రికెట్ పోటీల్లో పాల్గొనడానికి ఉత్సాహాన్ని కనబరచడం ఎంతో శుభసూచకం అని పేర్కొన్నారు. మొదటి రోజు క్రికెట్ పోటీల్లో పాల్గొనడానికి వచ్చిన ఆటగాళ్ళందరిని పరిచయం చేసుకొని ఉత్సాహపరిచారు. విద్యార్థులు చదువులతో పాటు సమానంగా క్రీడలకు కూడా ప్రాదాన్యతను ఇవ్వవలసిందిగా సూచించారు. ఇలాంటి వేడుకలను క్రమంగా జరపవలసిందిగా నిర్వాహకులను కోరారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన ఆటగాళ్లను వెలికితీసి రాష్ట్ర స్థాయి మరియు దేశ స్థాయిలో జరిగే పోటీలకు సన్నద్ధం చెయ్యాలని ఆదేశించారు. అదేవిధంగా నారం పేట జిల్లాలోని దామరగిద్ద మండలంలోని కాతన్ పల్లి గ్రామంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను మల్టీస్పెషలీటి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ప్రసాద్ శెట్టి,దీపిక శెట్టిల ఆధ్వర్యంలో ప్రారంభించారు.

# మాగనూరు పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్



నారాయణపేట, డిసెంబర్ 5,( నగర నిజం ):ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ తెలిపారు. గురువారం ఉదయం వార్షిక తనిఖీల్లో భాగంగా మాగనూరు పోలీస్ స్టేషన్ ను తనిఖీ నిర్వహించి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ సిబ్బందికి ఇచ్చిన కిట్ ఆర్టికల్స్ ను తనిఖీ నిర్వహించారు. వారికి ఇచ్చిన కిట్ ఆర్టికల్స్ అన్ని నీట్ గా క్రమ పద్ధతిలో ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5S విధానాన్ని పాటిస్తూ ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాల ను తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసుల గురించి, మరియు పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, ప్రాపర్టీ నేరాల నియంత్రణపై దృష్టి సారించాలని తెలిపారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమ కేటాయించిన గ్రామాలలో విధిగా పర్యటించాలని, ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరగాలపై వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా గా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ గారు మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో మక్తల్ సీఐ చంద్ర శేఖర్, ఎస్సై అశోక్ బాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# -అమ్మపల్లి ఆలయ అభివృద్దే ధ్యేయం- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**అమ్మపల్లి ఆలయ ప్రహరీ పునః నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి తన్విరాజు ముదిరాజ్**

**సొంత నిధులతో ఆలయ పునః నిర్మాణ పనులు కొనసాగిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి తన్వి రాజు ముదిరాజ్**





రాజేంద్రనగర్, డిసెంబర్ 5(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని చారిత్రక అమ్మపల్లి సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్దే తమ ధ్యేయమని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు మాజీ జెడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్ ప్రకటించారు. చారిత్రక ఆలయ పునః నిర్మాణ పనుల్లో తాము భాగస్వామ్యం కావడం తమ పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు వారు ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని నర్కూడ వద్ద చారిత్రక అమ్మపల్లి సీతారామచంద్రస్వామి ఆలయ ప్రహరీ గోడ పునః నిర్మాణ పనులకు గురువారంనాడు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శ్రీకారం చుట్టారు. ఇప్పటికే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు శంషాబాద్ మండల్ మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్ తమ సొంత డబ్బులతో ఆలయ పునః నిర్మాణ పనులు చేపట్టారు. ఈ నేపథ్యంలో పునః నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం నాడు ఆలయ ప్రహరీ గోడ నిర్మాణం పనులకు మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజుతోచేశారు భూమి పూజ చేశారు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రకాష్ గౌడ్.... చారిత్రక అమ్మపల్లి సీతారామచంద్రస్వామి ఆలయ పునః నిర్మాణ పనులు తమ చేతుల మీదుగా జరుగుతుండడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. రాజగోపురం పనులు పూర్తికా వచ్చాయని, అదేవిధంగా ఆలయ ప్రాకారం పనులు త్వరలోనే పూర్తి చేస్తామని ప్రకటించారు.

**చారిత్రక ఆలయాన్ని పరిరక్షించడమే ధ్యేయం -నీరటి తన్వి రాజు ముదిరాజ్**

శతాబ్దాల కాలం నాటి అమ్మపల్లి సీతారామచంద్రస్వామి ఆలయాన్ని పరిరక్షించుకోవడమే తమ ధ్యేయమని శంషాబాద్ మండల్ మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్ ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో అమ్మపల్లి ఆలయానికి పూర్వ వైభవం తేవడానికి తమ సొంత నిధులు వెచ్చిస్తున్నట్లు ప్రకటించారు. అమ్మపల్లి ఆలయ పునః నిర్మాణ పనులు చేయించే అదృష్టం తమకు దక్కడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు నీరటి తన్విరాజు ముదిరాజ్ అభిప్రాయపడ్డారు.

**అమ్మపల్లి ఆలయంలో ఎమ్మెల్యే, మాజీ జెడ్పిటిసి ప్రత్యేక పూజలు**

ఈ సందర్భంగా అమ్మపల్లి సీతారామచంద్రస్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు మాజీ జెడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల్ మాజీ వైస్ ఎంపీపీ నీలా మోహన్ నాయక్, ఆలయ ఈవో రామ శర్మ, అమ్మపల్లి ఆలయ డైరెక్టర్లు కృష్ణ ముదిరాజ్, సందనవెల్లి శ్రీనివాస్, గుండాల లావణ్య విశ్వనాథం, అడియాల మహేష్ కుమార్, ఎన్ అశోక్ ముదిరాజ్, ఆర్కిటిక్ భావన రెడ్డి, నీరటి రాజు ముదిరాజ్,నీరటి శేఖర్ ముదిరాజ్, పి కుమార్ గౌడ్, హెచ్ శివాజీ, రవి నాయక్, లింగం బిక్షపతి, నరసింహ, నీళ్ల శ్రీధర్ గౌడ్, ఏం లింగమయ్య, పి వెంకటయ్య, జి వినోద్ కుమార్, పి బలవంత్, ఎం మహేష్, ఎం సిద్దు తదితర స్థానిక నేతలు పాల్గొన్నారు.



# 7న మరికల్‌లో సీఎం కప్ క్రీడలు ప్రారంభం

**మరికల్ మండల ఎంపీడీవో కొండన్న**



నారాయణపేట,డిసెంబర్ 5,( నగర నిజం ): నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిషత్ కార్యాలయం, మరికల్ నందు ఈనెల 7న సీఎం క ప్ క్రీడల నిర్వహణ ఏర్పాట్ల గురించి సమావేశము ఏర్పాటు చేయడం జరిగినదని మరికల్ మండల ఎంపీడీవో కొండన్న తెలిపారు. గురువారం ఇట్టి క్రీడలపై సమావేశంలో మండల స్థాయి కమిటీని ఎన్నుకోవడం జరిగినది. ఇట్టి సీఎం కప్ క్రీడలు ఈనెల 7, 8 తేదీలలో గ్రామస్థాయిలో నిర్వహించడం జరుగుతుంది. అదేవిధంగా మండల స్థాయిలో 10, 11, 12 తేదీలలో నిర్వహించడం జరుగుతుంది. కనుక ఆసక్తి గల క్రీడాకారులు తమ తమ పేర్లను ఆన్లైన్లో ఈరోజు నుండి ఆరవ తేదీ సాయంత్రం వరకు నమోదు చేసుకోగలరు.

# కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులు పంపణీ



వికారాబాద్ జిల్లా( నగర నిజం ప్రతినిధి డిసెంబర్ 5:) మోమిన్పేట్ మండల్ లో గౌరవ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు శాసనసభాపతి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ మర్పల్లి మండల్ లోని కాల్ కూడా గ్రామంలో వెయ్యి ఎకరాల భూమి సేకరించి సోలార్ పవర్ ప్రాజెక్టు కట్టాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు అని చెప్పారు మన ప్రాంతంలో పారిశ్రమలు వస్తే యువకులకు ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని చెప్పారు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు మోమిన్ పేట మండలంలోని 54 వేల కోట్ల రూపాయలతో 33/11 కెవి విద్యుత్ సబ్టేషన్ ప్రారంభించారు మొరంపల్లి సిహెచ్సి హెల్త్ సెంటర్ ప్రారంభించారు.

# మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అరెస్ట్‌ను ఖండిస్తూన్నాము

**గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ కొమ్ము నవీన్ కుమార్**



ములుగు మండలం, డిసెంబర్ ,5,(నగర నిజం): గజ్వేల్ నియోజకవర్గం బి ఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్చార్జ్ కొమ్ము నవీన్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ నాయకుడు పదేళ్ల తెలంగాణ అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీర్ హరీష్ రావును అరెస్టును ఖండిస్తున్నాము.కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర పాలనపై తీవ్ర విమర్శలు చేసారు. ఈ సంవత్సర కాలంలో కాంగ్రెస్, యూటర్న్ ద్వంద వైఖరి, మోసపూరితమైన హామీలు నిస్సందేహమైన అబద్దాలతో ప్రజలను తెలంగాణను తప్పు త్రోవ పట్టించారాని, మహనీయుడు మహాత్మ జ్యోతిబా పూలె ప్రజా భవన్ పేరు పెట్టి ఓకే ఒక్కరోజు ప్రజా భవన్ కి వెళ్లి ప్రజా పాలనలో యూటర్న్ ,నాకు కాన్వాయ్ అవసరం లేదు నేను మీలో ఒకడినే అన్న ముఖ్యమంత్రి మాటకు యూటర్న్,6 గ్యారంటీలు 13హామీల విషయంలో యూటర్న్,రేషన్ కార్డు ల విషయంలో యూటర్న్, రెండు లక్షల జాబుల విషయంలో యూటర్న్, పెన్షన్స్ వవిషయం లో యూటర్న్ మహిళలకి నెలకి 2500/- రూపయాల విషయంలో యూటర్న్ రుణమాఫీ విషయంలో దేవుళ్ళ సాక్షిగా మోసం,బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే ల ఇంటికి వెళ్లి వారిని కాంగ్రెస్ లో చేర్చుకొని అది కాంగ్రెస్ కండువా కాదు దేవుని కండువా అని చెప్పించి కోర్ట్ ని ప్రజలని తప్పుద్రోవ పట్టే విధంగా అబద్దం. ఇలా ప్రతి విషయంలో తెలంగాణ ప్రతిష్ట దిగజర్చే విధంగా తెలంగాణ ప్రజలు ఆర్థికంగా కోలుకోలేని విధంగా చెర్యలు చెబెట్టుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు జరుపుకోవడం రాక్షస పాలనని తలపిస్తుంది అని అన్నారు, ప్రశ్నించే ప్రతిపక్షాలను అరెస్టు చేస్తా అనే ఆలోచన మానుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి హితవు పలికారు

# 2శాతం అగ్రకులకు 10 రిజర్వేషన్లు సాధ్యమైనప్పుడు,ఎస్సీలకు 20 శాతం రిజర్వేషన్లు ఎందుకు సాధ్యం కాదు-పిడమర్తి రవి

**జనాభా ప్రకారం ఎస్సీలను ఏబిసిడిలుగా వర్గీకరించాలి**

**దేవరకద్ర మాదిగల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మాజీ ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్,ఓయూ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు పిడమర్తి రవి**



డిసెంబర్ 05,(నగరనిజం ప్రతినిధి):తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్లు 20 శాతానికి పెంచాలని వాటిని ఏబిసిడిలు పంచాలని జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణ చేయాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్,మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు.గురువారం మాదిగల అసెంబ్లీ నియోజకవర్గాల సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రానికి పిడమర్తి రవి వచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పంజాబ్ రాష్ట్రంలో ఆ ప్రభుత్వం 20 శాతానికి ఎస్సీ రిజర్వేషన్లు పెంచిందని,కర్ణాటక ప్రభుత్వం 17% రిజర్వేషన్ పెంచాలని రిజర్వేషన్ పెంచితే చలానా రాష్ట్రంలో ఉన్న మాల మాదిగల మధ్య విభేదాలు తగ్గుతాయని తద్వారా మాదిగల మాల దామాషా ప్రకారం రిజర్వేషన్లు వస్తాయని.భారతదేశంలోని వ్యతిరేకమైన బిజెపి మనువాద ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లలో రెండు శాతం ఉన్న అగ్రవర్ణ పేదలకు 10%రిజర్వేషన్ కల్పించడం సాధ్యమైనప్పుడు జనాభాలో అత్యధికంగా ఉన్న దళితుల జనాభా దామాషాకు అనుగుణంగా భారతదేశ వ్యాప్తంగా 20 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని అన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించిన ప్రకటనకు అనుగుణంగా మాదిగలకు 14 శాతం గురించి రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల వారీగా వర్గీకరణ చేస్తే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు జనాభాకు అనుకూలంగా రిజర్వేషన్ ఫలాలు అందుతాయని అన్నారు.మంత్రివర్గ విస్తరణతో వర్గీకరణ వ్యతిరేక ఉద్యమం అంతమవుతుందని అది కేవలం కొందరు మంత్రి పదవి కోసం చేస్తున్న కృత్రిమ ఉద్యమం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మదనాపూర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పల్లేపాక ప్రశాంత్,మహబూబ్ నగర్ జిల్లా మాదిగ జేఏసీ అధ్యక్షులు బుర్ర సురేష్,కె.రాములు,గద్దమీది గోపాలకృష్ణ,బీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్,మెట్టే యాదన్న,కొత్తపల్లి కృష్ణ,పాతూరి రమేష్,గురిటదినేష్,రామలింగం, కాలే నరేందర్,శాంతయ్య,యాంకి రమేష్,అరుణ్ వెంకట్రాములు తదితర మాదిగ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# పుష్ప- 2 దుర్ఘటన బాదితులకు ఒక్కొక్కరికి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలి

**శివసేన ఉద్దవ్ తెలంగాణ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి సుదర్శన్ డిమాండ్**



హైదరాబాద్ డిసెంబర్ 5 (నగరనిజం న్యూస్ )బుదవారం రాత్రి సంధ్య టాకీస్ లో జరిగిన దుర్ఘటన బాధాకరమని శివసేన ఉద్దవ్ తెలంగాణ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఏ సుదర్శన్ పేర్కొన్నారు. పుష్ప- 2 ప్రీమియర్ షోలో రాత్రి జరిగిన ఘటనలో తొక్కిసలాటల ఘటనలో ఒక మహిళ ఒక బాబు చనిపోయారన్నారు.పెర్మియర్ షో లకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి లేకునప్పటికి డిజేలు పెట్టి భారి లైటింగ్స్ తో నానా హన్గమ చేసారని పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ షో కు సినిమా హీరో అల్లు అర్జున్ రావడం అభిమానులు విరుచుకపడటం తో తొక్కిసలాటలో తల్లి కొడుకు చనిపోయారన్నారు.దీనికి అల్లు అర్జున్ నైతిక బాధ్యత వహించాలని సుదర్శన్ డిమాండ్ చేసారు. థియేటర్ ఓనర్, ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్ హీరో అల్లు అర్జున్లను వెంటనే అరెస్ట్ చేయాలని,అలాగే సంధ్య టాకీస్ ను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేసారు. ఘటన జరిగి దాదాపు 20 గంటలు గడుస్తున్నప్పటి కి అల్లు అర్జున్ స్పందించక పోవడం అతని హహన్కారానికి నినిదర్శనమని విమర్శించారు.మృతులకు ఒక్కొక్కరికి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని సుదర్శన్ డిమాండ్ చేసారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# జాతి జనగణలో బీసీ గణన చేపట్టాల్సిందే

**బీసీ గణన పై జాతీయస్థాయిలో అఖిలపక్షం ఏర్పాటు చేయాలి**
**జనాభా దామాషా ప్రకారం బీసీల వాటా బీసీలకు ఇవ్వాలి**
**బీసీలపై కేంద్రం వివక్ష చూపిస్తుంది**
**బీసీ ప్రధానమంత్రి ఉన్న బీసీలకు న్యాయం దక్కడం లేదు**
**ఢిల్లీ ధర్నాలో బీసీ నేతలు**




న్యూ ఢిల్లీ డిసెంబర్ 5 (నగరనిజం న్యూస్ )వచ్చే జనవరి నెల నుండి దేశవ్యాప్తంగా జరిగే జాతి జనగణనలో బీసీ కులగనను చేపట్టాలని, బీసీ కులగన్న ద్వారానే దేశంలో బీసీలకు సామాజిక న్యాయం జరుగుతుందని, బీసీ గణన చేయకుండా జాతి గణన కేంద్ర ప్రభుత్వం చేయాలని చూస్తే అడ్డుకొని తీరుతమని వివిధ బీసీ సంఘాల నేతలు, అఖిలపక్ష రాజకీయ పార్టీల నేతలు ప్రకటించారు.నేడు అఖిలభారత ఓబిసి ఉద్యోగుల సంఘం ఫెడరేషన్ తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘాల సయుక్త ఆధ్వర్యంలో మహా ధర్నా చేపట్టారు దేశవ్యాప్తంగా జరిగే జనగణలో బీసీ బీసీ గణన చేపట్టాలని, మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోట కల్పించాలని,కేంద్రంలో ప్రత్యేక ఓబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లు రిజర్వేషన్ లు కల్పించాలనే ప్రధాన డిమాండ్ లతో న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మహా దర్నా నిర్వహించారు, ఈ మహా ధర్నాకు దేశవ్యాప్తంగా ఉన్న ఓబీసీ ప్రతినిధులు వందలాదిమంది హాజరయ్యారు ఓబిసి ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షులు జీ కరుణానిధి అధ్యక్షతన జరిగిన ధర్నాకు మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పు యాదవ్, వి హనుమంతరావు, రాపోలు ఆనంద భాస్కర్, మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకర్రావులు పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ జనాభాలో 60 శాతం పైగా ఉన్న ఓబీసీలను అన్ని రంగాల్లో సమాన వాటా కల్పించకుండా కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుందని అన్నారు ఓబీసీ ప్రధాని నరేంద్ర మోడీ ఉన్నప్పటికీ ఓబీసీలకు ఎలాంటి మేలు జరగడంలేదని స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు ఓబీసీ డిమాండ్లను ఏ ప్రభుత్వం పరిష్కరించడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు మరో నెల రోజుల్లో దేశవ్యాప్తంగా జరిగే జాతి జనగణలో బీసీ గణన చేపట్టాలని బీసీ గణన చేపడితే దేశ సమగ్రత దెబ్బతింటుంది అన్న సుడోమేధావులు ఎస్సీ ఎస్టీ కులాల జనాభా లెక్కలు సేకరిస్తే దేశ సమగ్రత దెబ్బతినదా ? అని వారు ప్రశ్నించారు బీసీ గణన చేయాలని దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు, చివరికి ఆర్ఎస్ఎస్ లాంటి కూడా మద్దతు తెలిపిన నేటి వరకు ఒక బీజేపీ పార్టీ మాత్రం మద్దతు తెలుపడం లేదన్నారు కులగణనకు అన్ని పార్టీలు సుముఖంగా ఉన్నాయన్నారు అందుకే జాతి జన గణ లో బీసీ గనన చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో తక్షణమే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారుబీసీ డిమాండ్ ల సాధన కోసం రైతు ఉద్యమ తరహాలో దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని చేపడుతామని,మా దేశంలో మరో మహా మండల్ ఉద్యమానికి సన్నద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు ఈ ఆందోళనలతో కార్యక్రమంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్, దానకర్ణ చారి, జి పాండు కురుమ, ఎం భాగ్యలక్ష్మి రవి ముదిరాజ్, కలకచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, తాటికొండ విక్రమ్ గౌడ్, రామరాజు యాదవ్, ఉప్పరి శేఖర్ సగర, యు చిన్నయ్య, జి మల్లేష్, నాగమల్లేశ్వరరావు, ఐలి వెంకన్న, ఈడిగ శ్రీనివాస్ గౌడ్, నరసింహ నాయక్, జాజుల లింగం, గణేష్, రామస్వామి, జయప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి శిక్షణ కోర్సులకు అడ్మిషన్లు ఆహ్వానం






సికింద్రాబాద్ డిసెంబర్ 5 (నగరనిజం న్యూస్)తెలంగాణ రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ సెట్విన్ సీతాఫల్మండి ఆధ్వర్యంలో యువతీ యువకులకు పలు ఉపాధి కోర్సులకు శిక్షణ అందించేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సీతాఫల్మండి శాఖ ఇన్చార్జి వై.అనిత తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెస్ ఆఫీస్, డిటిపి, Tally, సీసీటీవీ, సెల్ ఫోన్ రిపేరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, టైలరింగ్, బ్యూటీషియన్ వన్ ఇయర్ డిప్లమా టీచర్ ట్రైనింగ్ తదితర కోర్సులలో శిక్షణ ఇస్తున్నట్లు ఆమె తెలిపారు 10వ తరగతి,ఇంటర్ పాస్ అయి లేదా ఫెయిల్ అయిన విద్యార్థిని విద్యార్థులు గృహిణులకు ఇందులో శిక్షణ ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. పూర్తి వివరాలకు **ఫోన్ నెంబర్ 8142439336** నంబర్ను సంప్రదించాల్సిందిగా ఆమె కోరారు

# నేడు రాల్లగూడ పోచమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన- కౌన్సిలర్ బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్

**శ్రీ విద్యారణ్య భారతి చేతుల మీదుగా అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన**
**8 న అమ్మవారికి బోనాల సమర్పణ**





రాజేంద్రనగర్, డిసెంబర్ 5(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రాల్లగూడ వద్ద నూతనంగా నిర్మించిన పోచమ్మ దేవాలయంలో శుక్రవారం నాడు అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం నిర్వహించనున్నట్లు స్థానిక కౌన్సిలర్ బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ ప్రకటించారు. శ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి చేతుల మీదుగా జరగనున్న అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి ప్రజలు భారీగా తరలిరావాలని కౌన్సిలర్ పిలుపునిచ్చారు. రాల్లగూడ వద్ద పోచమ్మ దేవాలయాన్ని పునః నిర్మాణం చేపట్టడం జరిగిందని కౌన్సిలర్ బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ తెలిపారు. ఆలయ నిర్మాణం పనులు పూర్తయిన నేపథ్యంలో శుక్రవారం నాడు ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రముఖ హంపి పీఠాధిపతి శ్రీశ్రీ విద్యారణ్య భారతి చేతుల మీదుగా అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన వేడుకను ఘనంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలోవిగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి భక్తులతో పాటు ప్రజలు భారీగా తరలిరావాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

**8న అమ్మవారికి బోనాల సమర్పణ**

విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం అనంతరం డిసెంబర్ 8 ఆదివారం నాడు పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించడం జరుగుతుందని కౌన్సిలర్ బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ తెలిపారు. ఈ నేపథ్యంలో బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ప్రజలు సహకరించాలని, అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి బోనాలు సమర్పించాలని కౌన్సిలర్ విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం

**పాతూరి సతీష్ నాగరాణి దంపతుల కుమారుడు పాతూరి కళ్యాణ్ స్వామి నాలుగవ మహా పడిపూజ**
**గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్ సి రాజమౌళి గుప్తా**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , డిసెంబర్, 5,(నగర నిజం): మున్సిపల్ పరిధిలోని18 వ వార్డులో పాతూరి సతీష్ నాగరాణి దంపతుల కుమారుడు పాతూరి కళ్యాణ్ స్వామి నాలుగవ మహా పడిపూజ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు అయ్యప్ప మహా పడిపూజ లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ఎన్ సి రాజమౌళి గుప్తా మాట్లాడుతూ అయ్యప్ప స్వామి అనుగ్రహంతో అందరూ బాగుండాలని అయ్యప్ప మాల ధారణ వల్ల సర్వపాపాలు తొలగిపోయి కోరిన కోరికలు నెరవేరుతాయి అని అన్నారు.అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించిన పాతూరి కళ్యాణ్ స్వామికి వారి కుటుంబ సభ్యులకు అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలు నిండుగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల మెట్టయ్య గురుస్వామి, ఎర్రం శ్రీనివాస్ గురు స్వామి, బిఆర్ఎస్ యువ నాయకుడు ఎన్ సి సంతోష్, వినయ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారుద.

# కొండపాక మండలం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్‌గా మెరుగు ప్రభాస్ ఎన్నిక



కొండపాక మండలం, డిసెంబర్, 5,(నగరనిజం): కొండపాక మండలం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్గగా ఎన్నికైన మెరుగు ప్రభాస్ .ఈ సందర్భంగా ప్రభాస్ మాట్లాడుతూ తెలంగాణ యువజన కాంగ్రెస్ ఎన్నికలలో నాపై నమ్మకంతో కొండపాక మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గా గెలిపించిన ఓటరు మహాశయులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధియే పార్టీ అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. ఎన్నికల్లో సహకరించిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి,తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఆకాంక్ష రెడ్డికి, మరియు కొండపాక కుకునూరు పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరి లింగరావు, వీరపాక శ్రీనివాస్ రెడ్డి, వెలికట్ట గ్రామ అధ్యక్షుడు పెరుగు తిరుపతి మరియు సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు, ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని అన్నారు.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వం యూటర్న్ ప్రభుత్వం

**సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సీ సంతోష్ గుప్తా**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , డిసెంబర్ ,5,(నగర నిజం): సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సి సంతోష్ గుప్తా మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం యూటర్న్ ప్రభుత్వం అని బి ఆర్ ఎస్ యూత్ వింగ్ నాయకుడు సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ అన్నారు గజ్వేల్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎన్ సీ సంతోష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర పాలనపై తీవ్ర విమర్శలు చేసారు. ఈ సంవత్సర కాలంలో కాంగ్రెస్, యూటర్న్ ద్వంద వైఖరి, మోసపూరితమైన హామీలు నిస్సందేహమైన అబద్దాలతో ప్రజలను తెలంగాణను తప్పు త్రోవ పట్టించారాని, మహనీయుడు మహాత్మ జ్యోతిబా పూలె ప్రజా భవన్ పేరు పెట్టి ఒకే ఒక్కరోజు ప్రజా భవన్ కి వెళ్లి ప్రజా పాలనలో యూటర్న్ ,నాకు కాన్వాయ్ అవసరం లేదు నేను మీలో ఒకడినే అన్న ముఖ్యమంత్రి మాటకు యూటర్న్, ముచర్లలో 14 వేల ఎకరాల ఫార్మసిటీ ఫ్యూచర్ సిటీ విషయం లో యూటర్న్, లగచర్ల ఫార్మసిటీ విషయంలో అది ఫార్మ కాదు ఇండస్ట్రియల్ కారిడర్ అని యూటర్న్, ఆదానికి 100కోట్లు రిటర్న్ ఇచ్చేయడంలో యూటర్న్, 6 గ్యారంటీలు 13హామీల విషయంలో యూటర్న్, హైడ్రా ఏర్పరిచి పేదవారి ఇండ్లను కూలగొట్టి అన్న తిరుపతి రెడ్డి ఇంటి విషయానికి వచ్చేసరికి యూటర్న్,రేషన్ కార్డు ల విషయంలో యూటర్న్, రెండు లక్షల జాబుల విషయంలో యూటర్న్, పెన్షన్స్ వవిషయం లో యూటర్న్ మహిళలకి నెలకి 2500/- రూపయాల విషయంలో యూటర్న్ రుణమాఫీ విషయంలో దేవుళ్ళ సాక్షిగా మోసం,బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే ల ఇంటికి వెళ్లి వారిని కాంగ్రెస్ లో చేర్చుకొని అది కాంగ్రెస్ కండువా కాదు దేవుని కండువా అని చెప్పించి కోర్ట్ ని ప్రజలని తప్పుద్రోవ పట్టే విధంగా అబద్దం. ఇలా ప్రతి విషయంలో తెలంగాణ ప్రతిష్ట దిగజార్చే విధంగా తెలంగాణ ప్రజలు ఆర్థికంగా కోలుకోలేని విధంగా చెర్యలు చెబెట్టుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు జరుపుకోవడం రాక్షస పాలనని తలపిస్తుంది అని అన్నారు, ప్రశ్నించే ప్రతిపక్షాలను అరెస్టు చేస్తా అనే ఆలోచన మానుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి హితవు పలికారు.

# శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్న ప్రసాద వితరణ



చౌటుప్పల్ డిసెంబర్ 5 (నగర నిజం) :చౌటుప్పల్ స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో తిగుళ్ళ వీరాస్వామి బాలమణి దంపతులు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి వేద పండితులతో ఆశీర్వాదం తీసుకున్నారు అన్నప్రసాద వితరణ దాతలు మాట్లాడుతు అయ్యప్ప మాల వలన కలియుగంలో జరుగుతున్న తారతమ్యాలు మానవతా విలువలు అయ్యప్ప మాలదరణ వలన తెలుస్థాయి అని హిందూ మతంలో ఎన్ని కులమత బేధాలున్నా అయ్యప్ప మాల వేసిన తరువాత అందరూ ఒకటే అని నిరూపించే మాలే అయ్యప్ప మాల అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షుడు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురుస్వామి, గురుస్వాములు తుర్పటి శంకర్, చింతల సాయిలు, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, అంతటి రాము గౌడ్,దేప అనిల్, సుక్క సుదర్శన్, పెద్దగోని రమేష్ గౌడ్, బొరేం దయాకర్ రెడ్డి,గోశిక రాజేందర్,బొడ్డు రాజేందర్ రెడ్డి,తిరందాసు జగన్నాథం, కుంటల శశికాంత్, పల్సం రాజేష్ గౌడ్,పాలమకుల అశోక్, గంట నాగరాజు, కడారి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# సహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



చౌటుప్పల్ డిసెంబర్ 5 (నగర నిజం) : చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో సహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహస్ర ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర హోమియోపతి డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చినుకని శివప్రసాద్ జన్మదినం సందర్భంగా గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరమును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ డివిజన్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి, చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి ఉచిత కంటి శిబిరాన్ని హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం సంతోషకరమైన విషయం అని తెలంగాణ రాష్ట్ర హోమియోపతి డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చినుకని శివప్రసాద్ సేవలు వినియోగించుకోవాలని వారు చేస్తున్నటువంటి వైద్య సదుపాయాలు, సామాజిక కార్యక్రమాలు ప్రజలు ఉపయోగించుకోవాలని వారికి ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో మంది వైద్యులు ఉన్నప్పటికీ సేవా దృక్పథంతో కొద్ది మందిలో ఒకరు డాక్టర్ చినుకుని శివప్రసాద్ అని తెలిపారు. సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల క్రితం సామాజిక కార్యక్రమాలు పేదలకు సాయం అందించాలని ఉద్దేశం తోటి సహస్ర ఫౌండేషన్ ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు. భవిష్యత్తులో కూడా మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి జనాలకు పేదలకుదగ్గరవుతామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మిషన్ గ్రీన్ ఇండియాలో భాగంగా మొక్కలు నాటరు. ఉచిత కంటి వైద్య శిబిరంలో సుమారు 300 మంది ఉచితంగా కంటి పరీక్షలను చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ మన్మధ కుమార్, కంటి నిపుణులు పి నాగరాణి శ్రీనివాస్,డాక్టర్ మహేష్, చింతల శ్రీకాంత్, బాతరాజు ఆగయ్య, చినుకని మల్లేష్, చినుకని యువరాజు,సత్యం, సంజీవ, వామనమూర్తి, సంజీవరెడ్డి, అశోక్, సైదులు, యువజన సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# లాల్ కోట క్రాస్ రోడ్డు వద్ద కిరాణం హెూల్ సేల్ దుకాణంలో చోరీ

**మరికల్ పోలీసులకు ఫిర్యాదు**





నారాయణపేట,డిసెంబర్ 5,( నగర నిజం):నారాయణపేట జిల్లా లోని మరికల్ మండల పరిధిలోని లాల్కోట క్రాస్ రోడ్డుశివారులో శ్రీ మణికంఠ కిరాణం హెూల్సేల్ దుకాణంలో చోరీ జరిగింది. కిరాణం యజమానులు వేణుగోపాల్, మణికంఠలు గురువారం విలేకరులతో మాట్లాడుతూ దుకాణంలోని కౌంటర్లో 80 వేల నుండి లక్ష రూపాయల పైగా నగదును పెట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా తంసప్ బాటల్లో కారా కొబ్బరి స్వీట్ డబ్బాలు 50 వేలకు పైగా సామాగ్రి జరిగిందని బాధితులు వివరించారు. ఇట్టి విషయంపై మరికల్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు. మరికల్ పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించడం జరిగిందన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలుగా తూముకుంట ఆకాంక్ష రెడ్డి ఎన్నికైన సందర్భంగా

**డిసిసి అధ్యక్షులు,గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట కుంట నర్సారెడ్డి బలపరిచిన యువజన కాంగ్రెస్ అభ్యర్థులు గెలవడం జరిగింది**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , డిసెంబర్ , 5,(నగర నిజం): గజ్వేల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ యువజన కాంగ్రెస్ ప్రజాస్వామ్య బద్ధంగా జరిగినటువంటి అంతర్గత ఎన్నికలలో మన ప్రియతమ నాయకులు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి బలపరిచిన యువజన కాంగ్రెస్ అభ్యర్థులు గెలవడం జరిగింది. ఈ సందర్భంగా గజ్వేల్ లో బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకోవడం జరిగింది . తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా తూముకుంట ఆకాంక్ష రెడ్డి , సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా పొన్నాల రాజశేఖర్ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గం అధ్యక్షులుగా సర్వర్ పాషా (అజర్), జిల్లా ప్రధాన కార్యదర్శిగా డప్పు గణేష్ మరియు నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులుగజ్వేల్ ఎర్ర రాజశేఖర్ రెడ్డి, వర్గల్ పంజాల సాయి గౌడ్, మర్కుక్ శ్యామ్ గౌడ్, ములుగు జగదీశ్వర్ రెడ్డి, జగదేపూర్ క్రాంతి, కొండపాక బాబు, తూప్రాన్ శశి భూషణ్ రెడ్డి, మనోహరాబాద్ నవీన్ ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా వారికి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, సీనియర్ నాయకులు గాడి పల్లి శ్రీనివాస్, గంగిశెట్టి రాజు, ఏఎంసి డైరెక్టర్ యాదగిరి, గుండు లక్ష్మణ్, గజ్వేల్ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈది గాని శివులు, బూరుగుపల్లి వెంకటయ్య, రాజశేఖర్ రెడ్డి, కటకం రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూలు క్లీనర్ అదృశ్యం



జవహర్‌నగర్/ నగరనిజం న్యూస్ డిసెంబర్ 5 : లోకేష్ కుమార్ S/o రాఘవ (ఆలస్యం), వయస్సు: 50 సంవత్సరాలు, Occ: సెక్యూరిటీ, బాలాజీనగర్, నుండి ఫిర్యాదు అందింది. కాప్రా (ఎం), మేడ్చల్ (డి).కేసుకు సంబంధించిన వాస్తవాలు ఏమిటంటే ఫిర్యాదుదారు శ్రీ. కుటుంబ సమేతంగా బాలాజీ నగర్‌లోని మార్వాడి లేన్‌లోని హెచ్.నెం: 15-6/3లో నివాసముంటున్నట్లు కొపుల లోకేష్ కుమార్ తెలిపారు. అతనికి సంతానంగా ఇద్దరు కుమారులు మరియు ఒక కుమార్తె ఉన్నారు. 04.12.2024న 1800 గంటల సమయంలో అతను తన చిన్న కొడుకు రక్షిత్, లోకేష్ కుమార్, వయస్సు: 19 సంవత్సరాలు, OCC స్కూల్ బస్ క్లీనర్ జీతం ఇంట్లో ఇవ్వనందున, అతని కొడుకు తన ఫోన్‌ను ఇంట్లోనే ఉంచాడు. ఇంటి నుంచి బయటకు వెళ్లి అప్పటి నుంచి తిరిగి రాలేదు. ఫిర్యాదుదారు మరియు కుటుంబ సభ్యులు అతని కొడుకు కోసం తెలిసిన అన్ని ప్రదేశాలలో వెతికారు, కానీ ఫలించలేదు. అందువల్ల తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారు కోరారు.మ్యాన్ మిస్సింగ్ కింద కేసు నమోదు చేసి పరిశీలించారు.తప్పిపోయిన వ్యక్తి వివరాలు: శ్రీ. రక్షిత్, S/o: లోకేష్ కుమార్, వయస్సు: 19 సంవత్సరాలు, OCC: స్కూల్ బస్ క్లీనర్, R/o15-6/3, మార్వాడి లేన్, బాలాజీనగర్, కాప్రా (M), మేడ్చల్ (D). ఎత్తు: 5.2 అడుగులు, రంగు: సరసమైన, ధరించే దుస్తులు: ముదురు నీలం రంగు చెక్కుల చొక్కా, నలుపు రంగు ప్యాంటు, తెలిసిన భాషలు: తెలుగు, హిందీ, ఇంగ్లీష్ మాట్లడుడాని పోలీసులు తెలిపారు.

# మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అరెస్ట్ నిరసన మద్దతు కార్యక్రమం

**గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు గడియారం స్వామి, గజ్వేల్ మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎల్ల వెంకటేశం, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, డిసెంబర్ ,5,(నగర నిజం): గచ్చిబౌలిలోని పోలీస్ స్టేషన్ లో మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ను అరెస్టు చేసిన సందర్భంగా నిరసన కార్యక్రమం లో పాల్గొన్న గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎల్ల వెంకటేశం, బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు గడియారం స్వామి, సీనియర్ నాయకులు మెతుకు సాయిబాబా. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నాయకుడు పదేళ్ల తెలంగాణ అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీర్ హరీష్ రావును అరెస్టును ఖండిస్తున్నాము.కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర పాలనపై తీవ్ర విమర్శలు చేసారు. ఈ సంవత్సర కాలంలో కాంగ్రెస్, యూటర్న్ ద్వంద వైఖరి, మోసపూరితమైన హామీలు నిస్సందేహమైన అబద్దాలతో ప్రజలను తెలంగాణను తప్పు త్రోవ పట్టించారాని, మహనీయుడు మహాత్మ జ్యోతిబా పూలె ప్రజా భవన్ పేరు పెట్టి ఓకే ఒక్కరోజు ప్రజా భవన్ కి వెళ్లి ప్రజా పాలనలో యూటర్న్ ,నాకు కాన్వాయ్ అవసరం లేదు నేను మీలో ఒకడినే అన్న ముఖ్యమంత్రి మాటకు యూటర్న్,6 గ్యారంటీలు 13హామీల విషయంలో యూటర్న్,రేషన్ కార్డు ల విషయంలో యూటర్న్, రెండు లక్షల జాబుల విషయంలో యూటర్న్, పెన్షన్స్ వవిషయం లో యూటర్న్ మహిళలకి నెలకి 2500/- రూపయాల విషయంలో యూటర్న్ రుణమాఫీ విషయంలో దేవుళ్ళ సాక్షిగా మోసం,బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే ల ఇంటికి వెళ్లి వారిని కాంగ్రెస్ లో చేర్చుకొని అది కాంగ్రెస్ కండువా కాదు దేవుని కండువా అని చెప్పించి కోర్ట్ ని ప్రజలని తప్పుద్రోవ పట్టే విధంగా అబద్దం. ఇలా ప్రతి విషయంలో తెలంగాణ ప్రతిష్ట దిగజర్చే విధంగా తెలంగాణ ప్రజలు ఆర్థికంగా కోలుకోలేని విధంగా చెర్యలు చెబెట్టుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు జరుపుకోవడం రాక్షస పాలనని తలపిస్తుంది అని అన్నారు, ప్రశ్నించే ప్రతిపక్షాలను అరెస్టు చేస్తా అనే ఆలోచన మానుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి హితవు పలికారు.ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎల్ల వెంకటేశం, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు గడియారం స్వామి, సీనియర్ నాయకులు మెతుకు సాయిబాబా, యూత్ అధ్యక్షులు కాటు కళ్యాణ్ , చిట్యాల శ్రీను ,తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ అభివృద్ధి సంక్షేమ పథకాలు

**ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తాం**
**దివ్యాంగులపట్ల మానవత్వం ఉండాలి**
**దివ్యాంగులు స్వతంత్రంగా ఎదగాలి**
**శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 5 నగర నిజం:ప్రపంచ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మద్గుల్ చిట్టంపల్లి లోని డి పి ఆర్ సి భవనంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గురువారము జిల్లా ఐసిడిసి ఆద్వర్యంలో మక్దుల్ చిట్టెం పల్లి నందు డి పి ఆర్ సి భవనం నందు జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా పాల్గొన్న రాష్ట్ర శాసన సభాపతి ఈసందర్భంగా మాట్లాడుతూ... దివ్యాంగుల ప్రపంచ దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించిన మీ అందరికీ ధన్యవాదాలు తెలిపారు.దివ్యాంగులు మిగిలిన అందరితో సమానం. సమాజంలో వారు కూడా భాగమని ,మానవత్వంతో ఇప్పుడు సహాయం చేద్దామంటే రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగా లేవని, అయినప్పటికీ రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేశామని , ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు వస్తున్నాయి. ఇచ్చిన ఆరు గ్యారంటీలలో నాలుగు అమలు చేశామని అన్నారు. ఆర్థిక పరిస్థితి మెరుగైతే మిగిలిన హామీలను కూడా అమలు చేస్తామని అన్నారు. అందరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. దివ్యాంగుల పట్ల మానవత్వం ఉండాలి, వారిని మనతో సమానంగా చూడాలి, అంతేకానీ చిన్న చూపు ఉండకూడదని, ఏ సమస్యల నైనా విస్మరించవచ్చు కాని దివ్యాంగుల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించరాదన్నారు. దివ్యాంగుల సమస్యలను పట్టించుకోని వారే నిజమైన అంగవైకల్యం ఉన్నవారు. దివ్యాంగులు ఒకరిపై ఆధారపడకుండా స్వంతంగా బతకడానికి అవసరమైన ప్రయత్నాలు చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలలో స్పెషల్ కోటాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయంతో స్వంతంగా వ్యాపారాలు చేసుకుని స్వతంత్రంగా, ఆత్మగౌరవంతో బతకాలన్నారు.అంగవైకల్యాన్ని అధిగమించి స్టిఫేన్ హాకింగ్ ప్రపంచ ప్రసిద్ధ భౌగోళిక శాస్త్రవేత్తగా గుర్తింపు పొందారన్నారు. ప్రభుత్వ పరంగా మీకు సహాయం చేయడానికి నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ,మా గ్యాక్ ట్రస్ట్ ద్వారా దివ్యాంగులకు ట్రై సైకిల్ లు, ఇతర పరికరాలు కావలసిన వారికి చేయూత అందిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రభుత్వం దివ్యాంగుల కు హక్కులను కలిపించడం తో పాటు సమాజంలో వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. దివ్యాంగుల ఆత్మ స్థైర్యం తో ముందుకు వెళ్ళాలని , ప్రభుత్వం అన్ని విదాలుగా కృషి చేస్తుందని తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగుల క్రీడలలో గెలుపొందిన విజేతలకు స్పీకర్ గారితో కలిసి బహుమతులు అందజేశారు. అంగన్వాడీ పిల్లలకు యూనిఫాం దుస్తులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ అధికారిని కృష్ణవేణి, పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, శిశు సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, మున్సిపల్ వైస్ చైర్మన్ ముక్తార్ శంషాద్ బేగం, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, దివ్యాంగులు. తదితరులు పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు - శంషాబాద్ ఏసీపి శ్రీనివాసరావు

**శంషాబాద్ లో ఆకస్మిక తనిఖీలు**
**లాడ్జీలు, రెస్టారెంట్ల తో పాటు పాన్ షాప్ లపై పోలీసుల దాడులు**












రాజేంద్రనగర్, డిసెంబర్ 5(నగరనిజం ప్రతినిధి):శంషాబాద్ పరిధిలో ఎక్కడైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ శ్రీనివాసరావు తీవ్రంగా హెచ్చరించారు. రెస్టారెంట్లు,లాడ్జీల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిబంధనలు పాటించాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్ ఆదేశాల మేరకు ఏసీపీ శ్రీనివాసరావు పర్యవేక్షణ, ఇన్స్పెక్టర్లు బాలరాజు (ఆర్.జి.ఐ.ఏ), నరేందర్ రెడ్డి (శంషాబాద్ రూరల్), నాగయ్య (డిటెక్టివ్ ఇన్స్పెక్టర్) సారధ్యంలో పోలీసులు గురువారం రాత్రి శంషాబాద్ లోని వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పద వాహనాలతో పాటు రెస్టారెంట్లు, లాడ్జిలు, వ్యాపార సముదాయాలు, హాస్టళ్ళ లో విస్తృతంగా సోదాలు చేపట్టారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపడమే లక్ష్యంగా పెట్టుకొని గల్లీ గల్లీలో సోదాలు నిర్వహించి హడలెత్తించారు.అదేవిధంగా శంషాబాద్ లోని కిరాణా దుకాణాలు, పలు వ్యాపార సముదాయాల్లో సైతం పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఏసీపీ శ్రీనివాసరావు... నిబంధనలను ఉల్లంఘించి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. లాడ్జిలలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు అమర్చాలని, లాడ్జిలలో బస చేసే వారి పూర్తి వివరాలతో పాటు వారి ఆధార్ కార్డులు తీసుకోవాలని ఆదేశించారు. మరోవైపు గంజాయి, తదితర మత్తు పదార్థాల విక్రయాలు సాగించే వారిపై ఉక్కు పాదం మోపుతామని ఏసీపీ శ్రీనివాసరావు తీవ్రంగా హెచ్చరించారు. శంషాబాద్ పరిధిలో ఎక్కడైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు సాగుతున్నట్లుగా తమ దృష్టికి వస్తే ప్రజలు పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా పెట్టుకొని శంషాబాద్ లో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎస్సైల తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో ఘనంగా కాంగ్రెస్ నేత కొడిగంటి చంద్రారెడ్డి కూతురి వివాహ వేడుక

**నూతన వధూవరులు పూజా రెడ్డి - విజయ్ నందన్ రెడ్డిలను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి**
**శంషాబాద్ జె.డి కన్వెన్షన్ లో ఘనంగా వేడుక**





రాజేంద్రనగర్, డిసెంబర్ 5(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కుడి భుజం కొడిగంటి చంద్రారెడ్డి కూతురు వివాహ వేడుక ఘనంగా జరిగింది. గురువారం నాడు శంషాబాద్ పరిధిలోని జెడి కన్వెన్షన్ లో జరిగిన చంద్రారెడ్డి - యశోద దంపతుల కుమార్తె పూజా రెడ్డి- విజయ్ నందన్ రెడ్డి వివాహ వేడుకకు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన పలువురు రాజకీయ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులతోపాటు ప్రముఖులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన కొడిగంటి చంద్రా రెడ్డి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు కుడి భుజంగా ఎదిగారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతగా కొనసాగుతున్న చంద్రారెడ్డి - యశోద దంపతుల కూతురు పూజా రెడ్డి - విజయ్ నందన్ రెడ్డి వివాహ వేడుక శంషాబాద్ లోని జెడి కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్, చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత ఆర్ గణేష్ గుప్తా, శంషాబాద్ మున్సిపల్ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, శంషాబాద్ మండల్ మాజీ జడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్, నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, మల్కారం మాజీ సింగల్ విండో చైర్మన్ కాసుల చంద్రశేఖర్ గౌడ్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా శంషాబాద్ మండల్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, మాజీ వైస్ ఎంపీపీ నీలా మోహన్ నాయక్, సుల్తాన్ పల్లి మాజీ సర్పంచ్ దండు ఇస్తారి,జూకల్ మాజీ సర్పంచ్ పోరెడ్డి శ్రీనివాసరెడ్డి,బీజేపీ శంషాబాద్ మండల్ మాజీ అధ్యక్షుడు కొమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అనేగౌని శ్రీకాంత్ గౌడ్ తదితర నేతలు నూతన వధూవరులు పూజా రెడ్డి - విజయ్ నందన్ రెడ్డిలను ఆశీర్వదించారు.

**వధూవరులను ఆశీర్వదించిన సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి**

ఇదిలా ఉండగా శంషాబాద్ లో ప్రముఖ సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి కుటుంబ సమేతంగా కాంగ్రెస్ నేత కొడిగంటి చంద్రారెడ్డి కూతురు వివాహ వేడుకలో పాల్గొన్నారు. ఈ మేరకు సిద్దు రెడ్డి దంపతులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# యాలాల పిహెచ్‌సి నూతన వైద్యాధికారిగా భాద్యతలు చేపట్టిన డా. రుబియా నాజ్

**డాక్టర్ కి స్వాగతం పలికి ఘన సన్మానం చేసిన పిహెచ్‌సి సిబ్బంది**



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 5:వికారాబాద్ జిల్లా యాలాల్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన వైద్యాధికారిగా రుబియానాజ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా విధుల్లో చేరిన డాక్టర్ రుబియా నాజ్ కి స్వాగతం పలుకుతూ శాలువా, బొకేతో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చంద్ర ప్రకాష్ ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఏంఎల్ హెచ్ పీ మంజుల, జూనియర్ అసిస్టెంట్ బసయ్య , ఎల్ టి భారతి, ఏఎన్ఎంలు బి.లక్ష్మి, కవిత, జగదీశ్వరి , ఎస్.లక్ష్మి, అటెండర్ సంగీత, ఆయా ఇంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ప్రగతికి రథచక్రం ఆర్టీసీ

**పేదల సురక్షిత ప్రయాణమే ఆర్టీసీ రథచక్రం**
**రోడ్ల అభివృద్ధికి 260 కోట్లు మంజూరు**
**మహిళలకు ఉచిత ప్రయాణాన్ని అమలు చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం**
**బస్టాండ్ ను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తా- స్పీకర్**
**ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా ఆర్టీసీ సంబరాల్లో పాల్గొన్న శాసనసభాపతి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 5 నగర నిజం : తెలంగాణ ప్రజా పాలన– ప్రజా విజయోత్సవాలలో భాగంగా వికారాబాద్ ఆర్టీసీ బస్టాండ్ లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్.గురువారము ప్రజాపాలన విజయోత్సవాలలో బాగంగా వికారాబాద్ బస్టాండ్ లో ఏర్పాటు చసిన కార్యక్రమంలో ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలలో ముందుకు పోతుందని,గత ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో నాలుగు అమలవుతున్నాయి. ఈ ఆరు గ్యారెంటీ లలో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని అధికారంలోకి వచ్చిన ఇరవై నాలుగు గంటల లోనే అమలు చేశారు. ఇది ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. మహిళా ప్రయాణికులు పెరగడంతో బస్సులలో రద్దీ పెరిగింది, డిమాండ్ కూడా బాగా ఉన్నది. వికారాబాద్ డిపోకు యాబై నూతన బస్సులు కావాలని మంత్రి గారిని కోరితే ఆరు బస్సులు పంపారు. ప్రజా ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పరిస్థితులను సరిచేయడానికి కష్టపడుతున్నారు. ఏడాది పూర్తయ్యాక ఆర్థిక పరిస్థితులు ఇప్పుడిప్పుడే చక్కబడుతున్నాయి.వికారాబాద్ నియోజకవర్గంతో పాటుగా జిల్లాలో గత పదేళ్ళలో రోడ్లు సరిగ్గా లేక ప్రయాణాలు చేయలేని పరిస్థితి ఉండేదని, ముఖ్యమంత్రి గారు రోడ్ల అభివృద్ధికి 260 కోట్ల రూపాయలు మంజూరు చేశారన్నారు. ఈ నిధులతో నియోజకవర్గంలో రోడ్లను బాగు చేయిస్తామన్నారు.ప్రగతికి రథ చక్రం ఆర్టీసీ .మధ్యతరగతి, పేదవారు ఎక్కువగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణిస్తుంటారు. తక్కువ ఖర్చుతో, సురక్షితంగా, సౌకర్యంగా ప్రయాణించడానికి ఆర్టీసీ బస్సులను మించింది లేదు. నవంబర్ 30 నాటికి మహాలక్ష్మి పథకంలో భాగంగా రాష్ట్రంలో 114 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణించారు. 3, 856 కోట్ల రూపాయల చార్జీల డబ్బులు మహిళలకు ఆదా అయ్యాయి. మహాలక్ష్మి పథకం రాకముందు ఆర్టీసీ బస్సులలో నలబై శాతం మంది మహిళలు ప్రయాణిస్తే పథకం వచ్చిన తరువాత అరవై శాతం మంది ప్రయాణిస్తున్నారు. ఇరవై శాతం పెరిగారన్నారు. ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణంతో మహిళలకు ఆర్థికంగా ఖర్చులు తగ్గాయన్నారు. కూలి పనులకు వెళ్ళే వారికి, కూరగాయలు అమ్ముకునే మహిళలకు, చిన్నచిన్న ఉద్యోగాలు చేసే మహిళలకు డబ్బులు ఆదా అవుతున్నాయి. వికారాబాద్ జిల్లాలోని మూడు బస్ డిపోల ద్వారా ఇప్పటి వరకు రెండు కోట్ల ముప్పై మూడు లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారు. 85 కోట్ల చార్జీల డబ్బులు మహిళలకు ఆదా అయ్యాయి. బస్టాండ్ లలో ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాలు ఉండాలి. కూర్చోవడానికి బెంచీలు, కుర్చీలు, తాగడానికి మంచినీరు, బాత్రూంల సౌకర్యం, లైట్లు, ఫ్యాన్లు వంటివి మంచిగా ఏర్పాటు చేసారన్నారు. అదేవిధంగా బస్టాండ్ ను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళల ఉచిత ప్రయాణానికి అయిన ఖర్చులో భాగంగా 1, 375 కోట్లను ప్రభుత్వం తిరిగి ఆర్టీసీ కి చెల్లించింది. ఆర్టీసీ లాభాల బాటలో పయనించడానికి సిబ్బంది తమ వంతు కృషి చేయాలి. సమయానికి బస్సులు నడపాలి. ఎక్కువ లాభాలు వచ్చే రూట్లలో బస్సులను నడిపించాలి. బస్టాండ్ ను అభివృద్ధి చేయడానికి నా వంతు కృషి చేస్తాన్నారు.ప్రజా పాలన– ప్రజా విజయోత్సవాలలో పాల్గొంటున్న ఆర్టీసీ అధికారులు, సిబ్బందికి, ప్రయాణికులకు శుభాకాంక్షలు.ఈ కార్యక్రమలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ద్వార మహిళలకు ఉచిత ప్రయాణం ప్రభుత్వం కల్పించిందని, ఉచిత ప్రయాణం వల్ల పిల్లలకు పై చదువులకోసము చాల ఉపయోగపడుతుందని , ఉచిత ప్రయాణమ వలన మహిళలకు ఆదాయం అదా అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ అరుణ, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు. పాల్గొన్నారు.

## సిద్దాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యెల్లారం శేఖర్ రెడ్డి పెళ్లిరోజు సందర్భంగా అయ్యప్ప స్వాములకు అన్నదానం



షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 5 నగర నిజం కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ మారుతి హనుమాన్ మందిరంలో సిద్దాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యెల్లారం శేఖర్ రెడ్డి తన పెండ్లి రోజు సందర్భంగా అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు కౌన్సిలర్ సోమ్లా నాయక్,స్వాములు విష్ణుమూర్తి స్వామి, విట్టల్ చారి స్వామి,కిరణ్ గుప్తా స్వామి,వంశి గౌడ్ స్వామి,సాయి స్వామి, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.ద

## అయ్యప్ప స్వాములకు అన్నదాన చేసిన గడ్డల యాదగిరి



షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 5 నగర నిజం నందిగామ మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అంతిరెడ్డి గూడ గ్రామానికి చెందిన గడ్డల యాదగిరి స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గడ్డం యాదగిరి దంపతులను శాలువలతో ఘనంగా సన్మానించిన అయ్యప్ప కమిటీ సభ్యులు . ఈ కార్యక్రమంలో జిల్లెల్ల బాల్ రెడ్డి , మాజీ ఎంపీటీసీ దేపల్లె కుమార్ గౌడ్, తుమ్మల నరసింహులు యాదవ్, బంటారం సుదర్శన్ గౌడ్, నాట్కో శ్రీనివాస్, చించేటి కృష్ణ గౌడ్, బి మల్లేష్ గౌడ్, కావాలి మల్లేష్, నిరంజన్ గౌడ్, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇళ్ళు :సీఎం రేవంత్ రెడ్డి




డా బి ఆర్ అంబెద్కర్ తెలంగాణ సచివాలయం డిసెంబర్ 5,(నగర నిజం) తెలంగాణలో అర్హులైన నిరుపేదలందరికీ ఇండ్లు నిర్మించాలన్న లక్ష్యంతోనే ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను జోడించి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల కోసం ప్రత్యేకంగా యాప్ రూపొందించినట్టు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చెప్పారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో పాటు ఇతర మంత్రులు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే మొబైల్ యాప్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యం ఎంత గొప్పదైనప్పటికీ అమలులో లోపాలుంటే ప్రభుత్వంపై విశ్వసనీయత దెబ్బతింటుంది. పేదవారికి అన్యాయం జరుగుతుంది. అందుకే సాంకేతిక నైపుణ్యాన్ని జోడించి ఏ ఒక్క ఇల్లు కూడా అనర్హులకు చెందకూడదని ప్రత్యేకంగా యాప్ అందుబాటులోకి తెచ్చామని ఈ సందర్భంగా వివరించారు. ఇందిరమ్మ ఇండ్లను ప్రాధాన్యత క్రమంలో కేటాయిస్తాం. అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత కింద ఇండ్ల కేటాయింపు జరుగుతుంది. ముఖ్యంగా దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, వ్యవసాయ కూలీలు, పారిశుద్ధ్య కార్మికులు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్స్… ఈ క్రమంలో ప్రాధాన్యత ఇస్తూ ఇండ్లను కేటాయిస్తామన్నారు. ఉన్న స్థలాన్ని గరిష్టస్థాయిలో వినియోగించుకుని నిర్మించుకునేలా లబ్దిదారుల కోసం ప్రతి మండల కేంద్రంలో ఒక నమూనా ఇంటిని నిర్మించి చూపిస్తాం. అచ్చం అలాగే కట్టాలని కాకుండా అవగాహన కోసం మాడల్ హౌజ్‌ను చూపిస్తామని పేర్కొన్నారు. తొలి సంవత్సరంలో ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇండ్ల కేటాయింపులో భాగంగా మొత్తంగా 4.50 లక్షల ఇండ్లకు ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున నిధులకు పరిపాలనా అనుమతులు ఇచ్చామని తెలిపారు. ఆదివాసీలు, ఆదివాసీ తండాలు (ఐటీడీఏ తండాలకు) జనాభా ప్రాతిపదికన ప్రత్యేకంగా పరిశీలించి అదనంగా కొన్ని వేల ఇండ్లను నిర్మిస్తాం. ఇప్పుడు కేటాయించిన ఇండ్లు కాకుండా ఆదివాసీలకు ప్రత్యేక కోటా ఇస్తామన్నారు. గతంలో రుణాలు తీసుకుని ఇండ్లు కట్టుకున్న 7 వేల కుటుంబాల రుణాలను కూడా ప్రభుత్వం తీర్చి వారిని రుణ విముక్తులను చేస్తుంది. పెరిగిన ధరలు, పేదవాడి అవసరాలను దృష్టిలో పెట్టుకుని వారికి ఇండ్లు కట్టుకోవడానికి అండగా నిలవాలని ఈ పథకం తీసుకొచ్చింది. పెరిగిన ధరలు, పేదల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రతి పేద వాడికి 5 లక్షలు ఇచ్చి ఇండ్లు కట్టుకోవడానికి ప్రోత్సహిస్తుంది. 2004 నుంచి 2014 వరకు 25.04 లక్షల పేదలకు ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వడం జరిగింది. 2014 – 2023 కాలంలో 1. 52 లక్షలు డబుల్ బెడ్రూమ్ ల నిర్మాణం చేపడితే వాటిల్లో 60 నుంచి 65 వేల ఇండ్లు మాత్రమే పూర్తి చేయగా, అర్థాంతరంగా వదిలేసిన ఇండ్లను పూర్తి చేయడానికి ప్రజా ప్రభుత్వం 195 కోట్లను కేటాయించిందని, పేదలకు వెసులుబాటు కల్పిస్తూ విధివిధానాలను నిర్ణయించాం. అదనంగా ఒక గది కట్టుకుంటామంటే అందుకు వెసులుబాటు కల్పించామని, ఇదొక పండుగ సందర్భం. ఇండ్లు కట్టించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. ఆత్మగౌరవంతో బతకాలన్నది ప్రతి ఒక్కరి కల. ఇందిరమ్మ రాజ్యంలో ఇంటిముందు వెలుగుల్లో పండుగ చేసుకునే సందర్భమిది. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, ఇతర ప్రజా ప్రతినిధులు, సలహాదారులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# -కట్టుకున్న వాడే కడ తేర్చాడు- శంషాబాద్ ఏసీపీ శ్రీనివాసరావు

**కట్టుకున్న ఇల్లాలిని దిండుతో ఊపిరాడకుండా చేసి హతమార్చిన కిరాతకుడు**
**సుమలత అనుమానాస్పద మృతి కేసులో సంచలన విషయాలు బయటపెట్టిన పోలీసులు**
**పోలీసుల అదుపులో నిందితుడు సాయికుమార్**



రాజేంద్రనగర్, డిసెంబర్ 5(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎయిర్ పోర్ట్ కాలనీలో సంచలనం సృష్టించిన సుమలత అనుమానాస్పద మృతి కేసును పోలీసులు చేదించారు. కట్టుకున్న వాడే సుమలతను గొంతు నులిమి హత్య చేసినట్లుగా పోలీసులు నిర్ధారించారు. భర్త సాయికుమార్ సుమలతను దిండుతో ఊపిరాడకుండా చేసి కిరాతకంగా హత్య చేశాడని శంషాబాద్ ఏసీపీ శ్రీనివాసరావు ప్రకటించారు. దీంతో సుమలత అనుమానాస్పద మృతి కేసు మరో మలుపు తిరిగింది. వివరాల్లోకి వెళితే.... రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని





ఎయిర్పోర్ట్ కాలనీకి చెందిన సుమలత (33) అనే మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయం తెలిసిందే. మహేశ్వరం మండలంలోని డబిల్ గూడ ప్రాంతానికి చెందిన మృతురాలు సుమలతకు 11 ఏళ్ల క్రితం శంషాబాద్ పరిధిలోని ఎయిర్పోర్ట్ కాలనీకి చెందిన సాయికుమార్ తో పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. అయితే జల్సాలకు అలవాటు పడ్డ సాయికుమార్... అదనపు కట్నం కోసం గత కొంతకాలంగా కట్టుకున్న భార్యను శారీరకంగా మానసికంగా వేధించసాగాడు. ఈ క్రమంలో గత మంగళవారం రాత్రి పిల్లలు నిద్రపోయాక భార్య సుమలత పై దాడి చేసిన భర్త సాయికుమార్ దిండుతో ఊపిరి



ఆడకుండా చేసి హతమార్చాడు. అయితే అదే రాత్రి సుమలత కుటుంబ సభ్యులకు ఫోన్ చేసిన సాయికుమార్...సుమలత కడుపునొప్పితో బాధపడుతోందని, ఆసుపత్రికి తరలించానని కట్టుకథ అల్లాడు. అయితే మరునాడు ఉదయం ఏమీ తెలియని నంగ నాచి లా ఫోన్ చేసి సుమలత చనిపోయిందని నమ్మబలికాడు. అయితే అనారోగ్యం కారణంగా కూతురు మరణించిందని భావించి కుటుంబ సభ్యులంతా అంత్యక్రియలకు హాజరయ్యారు. అయితే అంత్యక్రియల సమయంలో సుమలత ఒంటిపై గాయాలు కనిపించడంతో కుటుంబ సభ్యులు అనుమానంతో పోలీసులకు సమాచారం అందించారు. దీంతో రంగంలోకి దిగిన శంషాబాద్ ఆర్జీఐఏ పోలీసులు... అంత్యక్రియలను అడ్డుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించిన పోలీసులు... కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు భర్త సాయి కుమార్ ను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు తమదైన శైలిలో విచారించడంతో అసలు విషయం బయటపడింది. సాయికుమార్ దిండు తో సుమలతను ఊపిరాడకుండా చేసి హతమార్చినట్లుగా ప్రాథమిక విచారణలో తేలిందని ఏసీపీ శ్రీనివాసరావు ప్రకటించారు. తాగిన మైకంలో ఈ ఘాతుకానికి పాల్పడినట్లుగా తెలుస్తోందని, ఇందుకు సంబంధించిన పూర్తి ఆధారాలు సేకరిస్తున్నామని వెల్లడించారు.అయితే హత్యకు గల కారణాలు ఏమిటి అన్న విషయంపై మరింత లోతుగా దర్యాప్తు సాగిస్తున్నట్లు చెప్పారు. మరోవైపు మృతురాలి ఒంటిపై ఉన్న గాయాలకు సంబంధించి పోస్టుమార్టం రిపోర్టులో బయటపడుతుందని ఏసీపీ వివరించారు.

## పూడూరులో ఘనంగా ప్రతిష్టాపన విగ్రహాల ఊరేగింపు



మేడ్చల్ డిసెంబర్ 05 (నగర నిజం)మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన సాయిబాబా ఆలయంలో ప్రతిష్టాపన చేసే విగ్రహాల ఊరేగింపును ఆలయ చైర్మన్ గొల్లంపల్లి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. అంతకుముందు వేద బ్రాహ్మణుల చేత ప్రతిష్టాపన విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపును చేపట్టారు.అనంతరం ఆలయం వద్ద గోపూజ,వేదస్వస్తి,యాగశాల ప్రవేశము,దీక్షాధారణ, అఖండస్థాపన,పంచగవ్యప్రశన–మార్జన,త్రిశూల పూజ, నీరాజన మంత్ర పుష్పములు,అంకురార్పణ, అగ్నిమథనం–అగ్నిప్రతిష్ఠ,ధ్వజారోహణ, భౌరీపూజ, ద్వాదశరాగాలాపన,జలాధివఆసము,క్షీరాధివాసము, నీరాజన–మంత్రపుష్పములు వంటి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయనిర్వాకులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.కార్యక్రమంలో నిర్వాకులు శేషి కుమార్,మార్కాంటీ. కృష్ణ,జీ.పరమేష్,నందు,లక్ష్మణ్,గోపాల్ యాదవ్,తపాలా శేఖర్,పోతర్ల మహేష్,కిరణ్,తుపాకుల సాయి,దాతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బోధనాభ్యసన సామాగ్రిని ఉపయోగించి పాఠ్యాంశాలను బోధించాలి డిఇఓ ఏ. రమేష్ కుమార్





నాగర్ కర్నూల్ జిల్లా డిసెంబర్ 5 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) ప్రతి ఉపాధ్యాయుడు విద్యాసంవత్సరంలో విద్యార్థులు సాధించాల్సిన సామర్థ్యాలు, దానికి ఉపకరించే బోధనాంశాలు, బోధన పద్ధతులు, వాటికి పట్టే సమయం, కావాల్సిన బోధనాభ్యసన సామగ్రి, మూల్యాంకనం తదితర అంశాల రూపకల్పను విధిగా చేసుకోని ప్రణాళికబద్ధంగా పాఠ్యాంశాల విద్యా బోధన కొనసాగించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. రమేష్ కుమార్ ఉపాధ్యాయులకు సూచించారు.గురువారం తెల్కపల్లి మండల పరిధిలోని రామ్ రెడ్డి పల్లి, చిన్న ముద్దునూరు ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రామ్ రెడ్డి పల్లి ప్రాథమిక పాఠశాలకు ఉదయం 9 గంటల ప్రార్థన సమయానికి డిఈఓ రమేష్ కుమార్ హాజరై పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు.అనంతరం తరగతి గదిలో విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించి ఉపాధ్యాయులకు సూచనలు సలహాలు అందించారు. అనంతరం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని నాగనూల్ మండల కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. డార్మెటరీ, స్టోర్ రూమ్, కిచెన్, ప్లే గ్రౌండ్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్న బియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండే కూరగాయలను డిఇఓ పరిశీలించారు. వండేందుకు సిద్ధంగా ఉంచిన కూరగాయల నాణ్యతను పరిశీలించారు.కోడిగుడ్లు బాగున్నాయో చెడిపోయాయో అని తనిఖీ చేశారు. విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఆహార పదార్థాలు, భోజనం వండేందుకు వినియోగించే పదార్థాలు కలుషితం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వహకులకు సూచించారు. స్టోర్ రూమ్ లో సరుకులు, వాటిని కలుషితం కాకుండా జాగ్రత్తగా భద్రపర్చాలని సూచించారు. కల్తీ, నాసిరకమైన బియ్యం, ఇతర ఆహార పదార్థాలు, కూరగాయలు సరఫరా చేసిన సమయంలో అధికారులకు సమాచారం అందించాలన్నారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. విద్యార్థినులను పలుకరించి వారికి అందిస్తున్న భోజన, వసతి సదుపాయాలు, విద్యా బోధన, రోజువారీ దినచర్య గురించి డిఇఓ ఆరా తీశారు. చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలు అధిరోహించాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే సెక్టోరియల్ అధికారులకు ఫిర్యాదు చేయాలని కోరారు. రానున్న ఇంటర్మీడియట్ పదో తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించే లా కృషి చేయాలని డిఈఓ సూచించారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు



నాంపల్లి గాంధీభవన్ డిసెంబర్ 5 (నగరనిజం) హైదరాబాద్ గాంధీ భవన్‌లో నిర్వహించిన ప్రజలతో మంత్రుల ముఖాముఖి కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున కార్యక్రమానికి హాజరై మంత్రి జూపల్లికి పలు సమస్యలపై దరఖాస్తులు, ఫిర్యాదులు అందజేశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఫించన్లు, రెవెన్యూ, తదితర సమస్యలపై ప్రజలు దరఖాస్తులు అందజేశారు. దరఖాస్తులకు స్వీకరించినప్పుడు మంత్రి జూపల్లి ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో పాటు ఇతర సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వాటిని పరిష్కరించాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. మొత్తం 103 దరఖాస్తులను మంత్రి ప్రజల నుంచి స్వీకరించారు. అంతకుముందు మంత్రి జూపల్లి మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ హయాంలో ప్రజస్వామ్యం ఖూనీ అయింది. నిరంకుశంగా వ్యవహరించారు. బీఆర్ఎస్ ది కుటుంబ, అవినీతి పాలన. ప్రజల స్వేచ్ఛను హరించారు. ప్రతిపక్షంతో పాటు స్వపక్ష గొంతునొక్కారు. కానీ సీయం రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం ..ప్రజల అకాంక్షల మేరకు నడుచుకుంటుంది. ప్రజలిచ్చిన అవకాశాన్ని మేము సద్వినియోగం చేసుకుంటున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందర్నీ కలుపుకొని పోతున్నారు. మా ప్రభుత్వం ప్రజాస్వామ్యయుతంగా వ్యవరిస్తుంది. మహత్మా జ్యోతిబాపూలే భవన్ తో పాటు జిల్లాల్లో ప్రజా వాణి ద్వారా ప్రజల వినతిపత్రాలను స్వీకరించి వారి సమస్యలను పరిష్కరిస్తున్నాం. టీపీసీసీ అధ్యక్షునిగా మహేష్ కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరించాక ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు వారంలో ఒక రోజు మంత్రులు గాంధీ భవన్‌లో ఉండేట్లు ప్రజలతో మంత్రుల ముఖాముఖి కార్యక్రమం ద్వారా సరికొత్త సంప్రదాయానికి నాంది పలికారు. గాంధీభవన్ లో కూడా పార్టీ కార్యకర్తలతో పాటు ప్రజల సమస్యలు వింటున్నామని వివరించారు. బీఆర్ఎస్ నేతల అరెస్ట్ విషయంపై స్పందిస్తూ..ప్రజాస్వామ్యంలో చట్టానికి ఎవరు అతీతులు కారని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని వ్యాఖ్యానించారు. పిల్లలు తప్పు చేస్తే తల్లిదండ్రులు మందలించాలి గానీ, కేసీఆర్ ఫాం హౌస్ కు పరిమితమై తన కొడుకు, అల్లుడిని పట్టించుకోవడం లేదని అన్నారు. గత బీఆర్ఎస్ పాలకుల మాదిరి నిరంకుశంగా వ్యవహరించడం లేదని స్పష్టం చేశారు. దర్నాలు చేసుకునే స్వేచ్చను ఇచ్చిందని, దాన్ని దుర్వినియోగం చేస్తే సహించేది లేదని చెప్పారు. ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తున్నామని, మా ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు బీఆర్ఎస్ నేతలకు లేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ పని అయిపోందని, వారు ఎంత గీపెట్టిన ప్రజలు పట్టించుకునే పరిస్థితి లేదని వెల్లడించారు.

# మంత్రి దామోదర్ రాజనర్సింహ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, డిసెంబర్ యవలట, 5,(నగరనిజం ): మంత్రి దామోదర్ రాజనర్సింహ పుట్టినరోజు సందర్భంగా వారిని జోగిపేట్ లో కలిసి శుభాకాంక్షలు తెలిపిన ,అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు గారు రాష్ట్ర పిసిసి కార్యదర్శిలు నాయిని యాదగిరి మరియు గోపాలరావు సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ బాబా గజ్వేల్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బాలయ్య, రాజు గౌడ్ , తదితరులు పాల్గొనడం జరిగింది.

# నవాబ్ నవాజ్ దమ్ బిర్యాని ప్రారంభించిన ఖమ్మం మాజీ ఎమ్మెల్యే యూనిస్ సుల్తాన్





ఖమ్మం ( నగర నిజం ప్రతినిది)స్థానిక సరిత క్లినిక్ సెంటర్లోని నవాజ్ నవాబ్ దమ్ బిర్యాని గురువారం నాడు ఖమ్మం మాజీ ఎమ్మెల్యే యూనిస్ సుల్తాన్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది ఈ ప్రారంభానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేందర్, ఎండి హుస్సేన్ ఖమ్మం జిల్లా యూత్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్లపల్లి సంతోష్ మరియు సుల్తాన్ కుమారుడు ఆఫ్టర్ నూన్ సుల్తాన్ పాల్గొన్నారు నవాజ్ నవాబ్ దమ్ బిర్యాని యాజమాన్యులు పోయింది సయ్యద్ యాకూబలి ఎన్ ఎస్ సి ఐ జిల్లా నాయకులు సయ్యద్ ఆసిఫ్ అలీ సయ్యద్ ఆఫ్రిద్ అలీ పాల్గొన్నారు ఈ సందర్భంగా యూనిట్ సుల్తాన్ మాట్లాడుతూ నవాజ్ నవాబ్ దమ్ బిర్యాని రోజురోజుకీ అభివృద్ధి చెందాలని బిర్యానీ విషయంలో మంచి క్వాలిటీ మైంటైన్ చేసి ప్రజల మెప్పు పొందలి అని దినదినం అభివృద్ధి ముందుకు సాగాలని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఈ నాయకులు కాసి మల్ల హరి నల్లపు కార్తీక్ కంచర్ల వెంకటేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# లంబాడ హక్కుల పోరాట సమితి కొత్తూరు మండల అధ్యక్షులుగా బాబురాజ్ నాయక్



షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 5 నగర నిజం లంబాడ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులుగా బాబురాజ్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. షాద్నగర్ తాలూకా లంబాడ హక్కుల పోరాట సమితి నాయకులు బుధవారం %ఖఖ=% కన్వెన్షన్ షాద్నగర్ లో సమావేశమై నియోజవర్గ స్థాయి పూర్తి కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్తూరు మండల పులిచర్ల కుంట తాండ కు చెందిన పాత్లావత్ బాబురాజ్ నాయక్ ను కొత్తూరు మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాంబాల్ నాయక్ చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాపై నమ్మకంతో మండల అధ్యక్షునిగా ఏకగ్రీవ ఎన్నుకున్న నాయకులందరికీ ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని తండాల హక్కుల సాధనకై పోరాటం చేస్తాననిఅన్నారు. అనునిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర, జిల్లా , తాలూకా కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాల కారణంగా నేడు వరి కొనుగోళ్లకు అంతరాయం



నారాయణపేట,డిసెంబర్ 5, ( నగర నిజం ):నారాయణపేట వ్యయసాయ మార్కెట్ లో గురువారం కురిసిన అకాల వర్షాల కారణంగా రేపు(శుక్రవారం) వరి కొనుగోళ్ళు నిలిపివేస్తున్నట్లు ఏఎంసి చైర్మన్ రాంపురం శివారెడ్డి గారు తెలిపారు. ఈ రోజు(గురువారం) టెండర్లు జరిపిన వరిని రేపు తూకాలు వేస్తారు కావున రేపు వరి అమ్మకాలకు ఎవ్వరూ రావొద్దని సూచించారు. కందుల కొనుగోళ్ళు మాత్రం యధావిధిగా కొనసాగుతాయని తెలిపారు. పేట వ్యవసాయ మార్కెట్ లో ఈ రోజు సుమారు 2 వేల బస్తాల ధాన్యం తడిసినట్టు అంచనా వేశారు. ఏఎంసి చైర్మన్ తో పాటు డైరెక్టర్ శరనప్ప, సెక్రటరీ భారతి, సూపర్వైజర్ లక్ష్మణ్, షాప్ యజమానులు, మార్కెట్ సిబ్బంది మరియు రైతులు తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు.

# యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన వారికి శాలువా తో సత్కరించిన : శేరి సతీష్ రెడ్డి



కూకట్పల్లి డిసెంబర్ 05,(నగర నిజం ప్రతినిధి నగేష్) :తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో కూకట్పల్లి నియోజకవర్గంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎండి సలీం ఎన్నికల్లో గెలుపొందడం జరిగింది, యువజన మేడ్చల్ జిల్లా ఎన్నికల్లో ఆరిఫ్ వైస్ ప్రెసిడెంట్ గా, మేడ్చల్ జిల్లా సెక్రెటరీ గా కృష్ణ, యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన వారికి శేరి సతీష్ రెడ్డి, శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జవహర్ బాల్ మంచ్ స్టేట్ కోఆర్డినేటర్ జిట్టా సునీల్ యాదవ్,115 డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణ రాజ్ పుత్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మొయిజ్, చంద్రశేఖర్, రాహుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రాందేవ్ రావ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త బాబ్జి రావు ను పరామర్శించిన : బండి రమేష్



కూకట్పల్లి డిసెంబర్ 05,(నగర నిజం ప్రతినిధి నగేష్) :మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లి రాందేవ్ రావ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త బాబ్జీరావును గురువారం కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పరామర్శించారు. బాబ్జి ఆరోగ్య పరిస్థితి పై ఆసుపత్రి సీఈవో యోబును వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రాణాపాయస్థితి లేదని బాబ్జి కోలుకుంటున్నారని ఆసుపత్రి వర్గాలు తెలియజేశాయి. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇతర రోగులను రమేష్ పరామర్శించారు,తమ ఆసుపత్రిలో అన్ని వైద్య విభాగాల్లో అతి తక్కువ ఖర్చుకే వైద్య సేవలు అందిస్తున్నట్టు ఈ సందర్భంగా యోబు రమేష్ కి వివరించారు. ఆసుపత్రి డాక్టర్ కమలాకర్ తో రమేష్ సమావేశ మయ్యారు, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. రమేష్ వెంట పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, (జివిఆర్) శివ చౌదరి, బచ్చు మళ్ళీ, రమణ, మధు, నలిని కాంత్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర యువజన కార్యదర్శిగా నంగి మహేశ్వర్ రెడ్డి నియామకం



నారాయణపేట, డిసెంబర్ 5,( నగర నిజం ):నారాయణపేట జిల్లా మరికల్ మండలం జిన్నారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నంగి మహేశ్వర్ రెడ్డిని రాష్ట్ర యువజన కార్యదర్శిగా నియమిస్తూ గురువారం హైదరాబాద్ గాంధీ భవన్ లో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ కార్యాలయంలో రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు కాలసాని సంజయ్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర చైర్మన్ గున్నా రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా నియమక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి, మేరుగు మధు, రాష్ట్ర కార్యదర్శి గూడూరి మదన్ మోహన్, సుభాష్ చంద్రబోస్, బొమ్మ అమర్, బొమ్మ ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మహా పూజతో పులకించిన ననాజీపూర్

**గడ్డం సుధాకర్ యాదవ్ నారికేళ గురుస్వామి ఆధ్వర్యంలో 18వ అహ పడిపూజ**

**మహా పడిపూజ లో పాల్గొన్న కర్ణకోటి ఈశ్వర్ జీ, శంషాబాద్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, శంషాబాద్, మొయినాబాద్,కొత్తూరు మండలాలు మండలాల అయ్యప్ప స్వాములు**







రాజేంద్రనగర్, డిసెంబర్ 5(నగరనిజం ప్రతినిధి):అయ్యప్ప స్వామి మహా పడిపూజతో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని ననాజీపూర్ గ్రామం పులకించిపోయింది. గురువారం నాడు గడ్డం సుధాకర్ యాదవ్ నారికేళ గురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన 18వ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి శంషాబాద్ మండలం తో పాటు కొత్తూరు, మొయినాబాద్ మండలాలకు చెందిన సుమారు 200 మంది అయ్యప్ప స్వాములు తరలివచ్చి హరిహర సుతుడిని స్మరించుకొని పులకించి పోయారు. గురువారం నాడు నానాజీపూర్ గ్రామానికి చెందిన గడ్డం సుధాకర్ యాదవ్ నారికేళ గురుస్వామి ఆధ్వర్యంలో శివాలయం ప్రాంగణంలో అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక నేత కర్ణకోటి ఈశ్వర్ జీ, శంషాబాద్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ స్వామి తో పాటు శంషాబాద్, కొత్తూరు, మొయినాబాద్ మండలాలకు చెందిన అయ్యప్ప మాలదారులు (అయ్యప్ప స్వాములు) 18వ మహా పడిపూజ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ మేరకు హరిహర సుతుడు అయ్యప్ప స్వామి కి సుధాకర్ యాదవ్, కర్ణకోటి ఈశ్వర్ జీ, చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ సహా మూడు మండలాల నుండి తరలివచ్చిన అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అత్యంత భక్తి శ్రద్ధలతో పడిపూజను నిర్వహించారు. ఈ నేపథ్యంలో అయ్యప్ప స్వాముల తో పాటు ననాజీపూర్ గ్రామానికి చెందిన సాధారణ ప్రజలు సైతం ఈ మహా పడిపూజ లో పాల్గొని మణికంఠుడిని దర్శించుకున్నారు. ఈ నేపథ్యంలో సుధాకర్ కాదు గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజతో ననాజీపూర్ గ్రామం గ్రామం లో ఆధ్యాత్మిక శోభ నెలకొంది.

**భక్తులకు అన్నదానం చేసిన గడ్డం శ్రీశాంత్ యాదవ్**

**అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజకు హాజరైన వందలాది మంది అయ్యప్ప స్వాముల తో పాటు సామాన్య భక్తులకు గడ్డం శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం (భిక్ష) కార్యక్రమాన్ని నిర్వహించారు.**

**అయ్యప్ప స్వాములకు మణికంఠుడి ఆశీస్సులు ఉండాలి - కర్ణకోటి ఈశ్వర్ జీ**

అయ్యప్ప మాలధారణతో కఠోర దీక్ష చేపట్టిన అయ్యప్ప స్వాముల దీక్షలు సఫలీకృతం కావాలని స్థానిక నేత కర్ణ కోటేశ్వర్ జీ ఆకాంక్షించారు. అయ్యప్ప స్వాములు ఎన్నో కఠోర దీక్షలతో మణికంఠుడి దర్శనానికి వెళ్తారని, ఈ నేపథ్యంలో అయ్యప్ప స్వాముల దీక్షలు ముగిసే వరకు హరిహర సుతుడి ఆశీస్సులు అయ్యప్ప స్వాములకు లభించాలని కోరుకుంటున్నట్లు ఈశ్వర్ జీ ప్రకటించారు. మరోవైపు 18వ ఏట అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని దిగ్విజయవంతంగా పూర్తి చేసుకున్న గడ్డం సుధాకర్ యాదవ్ నారికేళ గురుస్వామిని కర్ణకోటి ఈశ్వర్ జీ అభినందించారు.ఈ కార్యక్రమంలో గడ్డం మనెమ్మ రాజ మల్లయ్య యాదవ్, గడ్డం లత సుధాకర్ యాదవ్, గడ్డం శ్రీశాంత్ యాదవ్ తదితర అయ్యప్ప స్వాములు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# శంషాబాద్‌లో ఘనంగా ఐజేయూ నేత నరేందర్ రెడ్డి కుమారుడి వివాహ వేడుక

**మల్లికా కన్వెన్షన్ లో ఘనంగా కర్షక్ రెడ్డి - శ్రేయ దంపతుల వివాహ వేడుక**

**వధూవరులను ఆశీర్వదించిన ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి, ఐజేయూ స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, ఎంఏ మాజీద్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు కల్లూరి సత్యనారాయణ తదితర జర్నలిస్టు సంఘ నేతలు**



రాజేంద్రనగర్, డిసెంబర్ 5(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ మల్లికా కన్వెన్షన్ లో ఐజేయు కార్యదర్శి వై నరేందర్ రెడ్డి కుమారుడి వివాహ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. గురువారం ఉదయం శంషాబాద్ లోని మల్లికా కన్వెన్షన్ లో జరిగిన కర్షక్ రెడ్డి- శ్రేయ దంపతుల వివాహ వేడుకకు ప్రెస్ అకాడమీ చైర్మన్ తో పాటు ఐజేయు,టీయూడబ్ల్యూజే కు చెందిన పలువురు నేతలు, జర్నలిస్టుల తో పాటు రాజకీయ ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. గురువారం ఉదయం తొమ్మిది గంటలకు మల్లికా కన్వెన్షన్ లో జరిగిన నరేందర్ రెడ్డి కుమారుడి వివాహ వేడుకలో పాల్గొన్న రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కె శ్రీనివాసరెడ్డి, ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, ఎంఏ మాజీద్, టియుడబ్ల్యూ జే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ, ఐ జేయు జాతీయ కార్యవర్గ సభ్యులు కల్లూరి సత్యనారాయణ, ఉప ప్రధాన కార్యదర్శి కే రాములు, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జి మధు గౌడ్, టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి మంచర్ల శ్రీనివాస్, జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్టులు బొడ్డు మనోహర్, కోట్ల చంద్రకాంత్, మంచర్ల నర్సింగ్ రావ్, మన్నె మధు కిరణ్, హైదరాబాద్ నగర మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి తదిత రాజకీయ ప్రముఖులు నూతన వధూవరులు కర్షక్ రెడ్డి - శ్రేయ దంపతులను ఆశీర్వదించారు.

# చంద్రారెడ్డి కూతురి వివాహ వేడుకలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నేత బుక్క వేణుగోపాల్



రాజేంద్రనగర్, డిసెంబర్ 5(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని జెడి కన్వెన్షన్ లో జరిగిన కాంగ్రెస్ సీనియర్ నేత కొడిగంటి చంద్రారెడ్డి కూతురు వివాహ వేడుకలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ పాల్గొన్నారు. గురువారం ఉదయం చంద్రారెడ్డి కూతురు పూజా రెడ్డి- విజయ్ నందన్ రెడ్డి వివాహ వేడుక జెడి కన్వెన్షన్ లో ఘనంగా జరిగింది. ఈ వేడుకలు పాల్గొన్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ తో పాటు జూకల్ మాజీ ఎంపీటీసీ సభ్యుడు బుక్క ప్రవీణ్, బీజేవైఎం నేత కనకమామిడి కిట్టు, తదితర నేతలునూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఒక్క సంవత్సరంలో నాలుగు ఉద్యోగాలు తీగపురం సౌమ్య రెడ్డి



మొయినాబాద్, డిసెంబర్ 05( నగర నిజం )మండల పరి ధిలోని చిలుకూరు గ్రామ గడ్డం సౌమ్యారెడ్డి ఏడాది కాలంలో నాలుగు ఉద్యో గాలు సాధించింది. బాలాపూర్ మండల పరి ధిలోని నాదరుల్ ప్రాంతానికి చెందిన గడ్డం సౌమ్యారెడ్డి ఇంటర్ పూర్తి అయిన తరువాత 2014లో మండల పరిధి లోని చిలుకూరు గ్రామానికి చెందిన శ్రీధర్రె డ్డితో వివాహం జరిగింది. వివాహం అనం తరం విద్యాభ్యాసాన్ని కొనసాగించి బీఎడ్, ఎంఎస్సీ పూర్తి చేసింది. 2023లో ఆగస్టులో గత ప్రభుత్వం నిర్వహించిన టీజీటీ, పీజీటీ, గురుకులాల లెక్చరర్ పరీక్షలు రాసింది. టీఎ స్పీఎస్సీ గత ఏడాది సెప్టెంబర్లో నిర్వ హించి జేఎల్ పరీక్ష కూడా రాసింది. ఈ ఏడా దిలో టీజీటీ, పీజీటీ, గురుకులాల పరీక్ష ఫలి తాలు రాగా, అన్నింటిలో ఉత్తమ ఫలితాలు సాధించి ఒకేసారి మూడు ఉద్యోగాలు పొందింది ప్రస్తుతం చేవెళ్ల మండల పరిధిలోని ఊరేళ్ల గ్రామంలో ఉన్న బీసీ గురుకుల జూనియర్ ఇంటర్ కళాశాలలో లెక్చర ర్ గా విధులు నిర్వ హిస్తుంది సౌమ్యరెడ్డి 2023లో టీఎస్ పీ ఎస్సీ ద్వారా జూనియర్ లెక్చరర్ ఉద్యోగాలకు నిర్వహించిన పరీక్ష ఫలితాలు ప్రభుత్వం ఈ నెల 4వ తేదీన విడుదల చేసింది. ఈ ఫలి తాల్లో కూడా స్టేట్ 8వ ర్యాంకు సాధించింది. ప్రస్తుతం గురుకుల జూనియర్ కళాశాలలో చేస్తున్న ఉద్యోగం వదిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వచ్చిన ఉద్యోగంలో ఆమె చేరే అవకాశం ఉంది దీంతో భర్త శ్రీధర్ రెడ్డి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

# ఒక సంవత్సర కాలంలో 6 గ్యారెంటీలపై బిజెపి చార్జిషీట్



నగర నిజం /యాకుత్పురా నియోజకవర్గహైదరాబాద్ యాకుత్పురా నియోజకవర్గం ఉప్పుగూడలో భారతీయ జనతా పార్టీ బహిరంగ సభ నిర్వహించింది ,కాంగ్రెస్ గ్యారెంటీల గారడి ,ఆరు అబద్ధాలు, 66 మోసాలు ,కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలపై బిజెపి చార్జిషీట్ అని నినాదంతో ఉప్పుగూడలోని పంచముఖి హనుమాన్ దేవాలయం ముందర భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు కాంగ్రెస్ ఆరు గ్యారంటీ ల భాగంలో భాగంగా ఒక్క ఉచిత ఆర్టీసీ బస్సు తప్ప ఏ ఒక్క గ్యారెంటీలు కూడా ఈ ఒక్క సంవత్సరంలో అమలు కాలేదు అని అమలుకు నోచుకోలేని వాగ్దానాలు చేసి బిఆర్ఎస్ చేసిన తప్పులు కాంగ్రెస్ కూడా చేసి ప్రజలకు మభ్యపెడుతున్నాయని పలువురు కాంగ్రెస్కు సవాల్ విసిరారు కుర్చీలోకి రానంత వరకు ఒక మాట కుర్చీలోకి వచ్చాక ఒక మాట మాటలతోనే మభ్యపెడుతూ కాలం వెల్ల పుచ్చుతున్నారని తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యాకుత్పురా కంటెస్టెడ్ ఎమ్మెల్యే వీరేంద్ర యాదవ్ ,కార్పొరేటర్ శ్వేత మధుకర్ రెడ్డి, గౌలిపుర కార్పొరేటర్ ఆలే భాగ్యలక్ష్మి ఆలే భాస్కర్ ఆలే జితేందర్, సీనియర్ బిజెపి నాయకులు మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# హయత్ నగర్ కుంట్లూర్ రోడ్డు లో సుబ్రహ్మణ్య కాలనీలో విరాజ్ చిల్డ్రన్స్ క్లినిక్ ప్రారంభించిన కళ్లెం నవజీవన్ రెడ్డి





(నగర నిజం):హయత్ నగర్ డివిజన్: పరిధిలో సుబ్రహ్మణ్య కాలనీ స్మార్ట్ పాయింట్ వెనక నూతనంగా ఏర్పాటు చేసిన విరాజ్ చిల్డ్రన్స్ క్లినిక్ ప్రారంభోత్సవం లో ముఖ్య అతిథులుగా స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు క్లినిక్ ఏర్పాటు చేసిన %ణతీ%. సోనీ క్రాంతి కుమార్ కు శుభాకాంక్షలు తెలుపుతూ.హయత్ నగర్ డివిజన్ ప్రజలకు చుట్టుపక్క గ్రామాల వారికి.కాలనీ వారికి. అందుబాటులో ఉండే విధంగా చిన్నపిల్లలకు నాణ్యమైన వైద్యం అందించాలని. కోరుకుంటున్నాను అని .క్లినిక్ ఏర్పాటు చేయడం అభినందించవలసిన విషయమని, పేద మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని ఫీజు పరిమితి ఉండే విధంగా చూడాలని వారు తెలపడం జరిగింది. ఈ యొక్క ప్రారంభోత్సవంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప సీనియర్ నాయకులు గంగాని శ్రీను అరుణ్, కాలనీ వాసుల పాల్గొన్నారు.

# చేనేత కుటుంబాన్ని ఆదుకోవాలి



గట్టుప్పల (నగరనిజం):ప్రతినిధి డిసెంబర్.5 గట్టుప్పల గ్రామానికి చెందిన చేనేత కార్మికురాలు కుకూడాల శోభ గుండెపోటుతో మరణించారు మృతురాలి కుటుంబన్నీ చేనేత కార్మిక సంఘం నాయకులు పరామర్శించారు, చేనేత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి వెంకటేశం మాట్లాడుతూ చేనేత పరిశ్రమ దిగజారిపోవడం కారణంగా నేసిన చీరలు అమ్ముడుపోక చేనేత బతుకులు ఆగమైపోతున్నయన్నారు, చేనేత పరిశ్రమని కాపాడాలని ప్రభుత్వన్నీ కోరారు , మండల చేనేత కార్మిక నాయకులు అందం రాము,కుకుడల అశోక్, కర్నాటి యాదయ్య, నామని స్వామి, వల్లకాటి నరసింహ, కుకూడల స్వామి, సురపల్లి మాణిక్యం, సంగపు శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు

# జాతీయస్థాయి బాల్ బ్యాట్మెంటన్ ఛాంపియన్‌కు ఏరుకాల గణేష్ ఎంపిక



**గట్టుప్పల (నగరనిజం):ప్రతినిది రమేష్ డిసెంబర్ 5:జాతీయస్థాయి బాల్ బ్యాట్మెంటన్ ఛాంపియన్షిప్ పోటీలకు నల్లగొండ జిల్లా గట్టుప్పల్ మండలానికి చెందిన ఎరుకల గణేష్ ఎంపికైనట్లు జిల్లా బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏ బయన్న తెలిపారు,ఈనెల 1నుండి 4వ వరకు ఏఎస్ రావు నగర్ మారుతి బాల్ బ్యాడ్మింటన్ గ్రౌండ్స్ లో సన్నదాత శిబిరం నిర్వహించి ముగింపు కార్యక్రమంలో ఈ క్రీడలు ఈనెల 6 నుంచి 8 వరకు కర్ణాటక రాష్ట్రంలోని కుశాల్ నగర్ కోడుగు జిల్లాలో జరిగే 8వ ఫెడరేషన్ కప్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ తెలంగాణ పురుషుల జట్టు ఎంపిక చేసినట్లు తెలంగాణ బాల్ బ్యాడ్మింటన్ సంఘ ప్రధాన కార్యదర్శి వివి రమణ ఒక ప్రకటనలో తెలిపారు.**

# యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా తుమ్మల ప్రణీత్ యాదవ్



**రంగారెడ్డి / నగరనిజం :**యువజన కాంగ్రెస్ అబ్దుల్లాపూర్ మెట్ అధ్యక్షుడిగా మండల పరిధిలోని పిగ్లిపురం గ్రామానికి చెందిన తుమ్మల ప్రణీత్ యాదవ్ ఎన్నికయ్యారు యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో విజయం సాధించారు. ఆయన మాట్లాడుతూ తనకు మద్దతు తెలిపిన యువజన కాంగ్రెస్ నాయకులకి, కార్యకర్తల లందరికికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి, కాంగ్రెస్ పార్టీ నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ బలోపేతానికి నిరం తరం పనిచేస్తానని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.

# మౌలిక వసతుల కల్పనకు కృషి కాకుమాను సునీల్



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 5 ( నగరనిజం ) : ప్రతి కాలనీలో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని టీపీసీసీ సభ్యులు, కౌన్సిలర్ కాకుమాను సునీల్ అన్నారు. గురువారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కమ్మగూడ 18 వ వార్డు పాత ఊరిలో నూతన అంతర్గత డ్రైనేజీ పనులకు స్థానిక కౌన్సిలర్ కాకుమాను సునీల్ శంకుస్థాపన చేశారు. అనంతరం కౌన్సిలర్ కాకుమాను సునీల్ మాట్లాడుతూ...ప్రతి కాలనీలో మౌలిక వసతులకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనూగుణంగా ముందుకెళ్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే కాలనీలలో ముమ్మరంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అన్నారు. సకాలంలో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ పనులు పూర్తి చేయాలన్నారు. దశాబ్దాలుగా డ్రైనేజీ వ్యవస్థ లేక ఇబ్బందులు పడుతున్న ఊరి ప్రజలకు నుతన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసినందుకు పాత ఊరు ప్రజలు కౌన్సిలర్ కాకుమాను సునీల్ కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పాత ఊరి ప్రజలు, కాలనీల వాసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
**RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE**